పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 58 | శనివారం 30-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# జమీందార్ల లెక్క

## కొందరు ఎమ్మెల్యేల తీరుపై సీఎం రేవంత్ అసంతృప్తి

- పార్టీని, ప్రభుత్వాన్ని వదిలి సొంత ప్రచారంతో సరి.. చేద్దామనుకున్న కార్యకర్తలనూ చేయనివ్వడం లేదు
- పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి చురకలు.. పార్టీ నేతలంతా ఎస్ఐఆర్‌కు సిద్ధంగా ఉండాలి
- మంత్రులూ డ్యూటీలు వేసుకుని పనిచేయాలి..
- నాకూ ఒక నియోజకవర్గం కేటాయించండి
- కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, మే 29 మీడియా టుడే**
కొంత మంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు జమీందార్లు లెక్క వ్యవహరిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో వారియర్ల లెక్క పని చేశారని గుర్తు చేశారు. ఇప్పుడా కార్యకర్తలను ఎమ్మెల్యేలు కొందరు తమ వ్యక్తిగత ప్రచారానికే పరిమితం చేస్తున్నారని తప్పుబట్టారు. ఎమ్మెల్యే కూర్చుంటే, నిలబడితే, టెంకాయ కొడితే ఫొటోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికే కార్యకర్తలను పరిమితం చేస్తున్నారని చెప్పారు. వారిని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయనివ్వడం లేదని కుండబద్దలు కొట్టారు. రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్, సీఎం ఇచ్చిన సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలను ఆ ఎమ్మెల్యేలు పట్టించుకోవట్లేదని, ఆయా ఎమ్మెల్యేల వ్యక్తిగత కార్యక్రమాలను ప్రచారం చేస్తున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా తనకు సమాచారం ఉందని తెలిపారు. సహజంగా ఎమ్మెల్యేలతోనే కార్యకర్తలకు పనులు ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి వారు ఆసక్తి చూపట్లేదన్నారు. ఆయా ఎమ్మెల్యేలు ఈ తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు సోషల్ మీడియాలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేయించాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలకు సోషల్ మీడియాను ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాలు(పీఏసీ), సలహా కమిటీల ఉమ్మడి సమావేశంలో పార్టీ సోషల్ మీడియా ఎన్నికల ముందు పని చేసినట్లుగా అధికారంలోకి వచ్చాక పనిచేయట్లేదంటూ పలువురు సభ్యులు ఫిర్యాదు చేయగా ముఖ్యమంత్రి స్పందిస్తూ ఎమ్మెల్యేలకు చురకలు అంటించారు. ఎన్నికల కమిషన్ జూన్ నెలలో తెలంగాణలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన కార్యాచరణపైన చర్చించేందుకు జరిగిన ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటుగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, రెండు కమిటీల సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఎస్ఐఆర్‌తో పాటుగా పలు అంశాలపైన సభ్యులంతా తమ అభిప్రాయాలు వినిపించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహనను ప్రజాప్రతినిధులు పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గతంలో బూత్ ఎన్ రోలర్‌ల సాయంతో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేయించగలిగామని, ఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్‌గాంధీతో సన్మానం చేయించామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించిన ఎన్‌రోలర్ల సేవలను ఎస్ఐఆర్ విషయంలోనూ తీసుకోవాలని సూచించారు. డిజిటట్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇన్‌చార్జిని నియమించి నిరంతరం పర్యవేక్షించామని, ఎస్ఐఆర్ పర్యవేక్షణకూ అదే తరహాలో 119 నియోజకవర్గాలు, 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించాలని టీపీసీసీ చీఫ్‌కు సూచన చేశారు. ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తప్పనిసరిగా ఆయా నియోజకవర్గాలకు అందుబాటులో ఉండాల్సిందేనన్నారు.

# కొనుగోళ్లలో మాదే రికార్డు

**ఇప్పటికే 60 లక్షల టన్నులు కొనుగోలు చేశాం**
**పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**
**ఎమ్మెస్పీ ప్రకటించి వదిలేస్తే.. పంటనంతా ఎవరు కొనాలి?: తుమ్మల**



**హైదరాబాద్, మే 29 మీడియా టుడే**
ప్రస్తుత సీజన్‌లో దేశంలో అత్యధిక మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసింది తెలంగాణ ప్రభుత్వమేనని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో 60 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుచేస్తే... ఏపీలో 24 లక్షలు, తమిళనాడులో 12 లక్షలు, మహారాష్ట్రలో 3 లక్షలు, కేరళలో 2 లక్షల టన్నులు మాత్రమే సేకరించారని చెప్పారు. కేంద్రం అనుమతిచ్చిన దానికి మించి రూ. 16,479 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డిలతో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ధాన్యం, బియ్యం సేకరణ కోటా కేటాయింపుల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరుగుతుంటే.. కేంద్రం ఎఫ్‌సీఐ సేకరణ టార్గెట్‌ను ఏటా తగ్గిస్తోందని విమర్శించారు. బీజేపీ నేతలు కల్లాల చుట్టూ తిరిగేబదులు, ఢిల్లీకి వెళ్లి అదనపు కోటా తీసుకురావాలని సూచించారు. ధాన్యం సేకరణపై ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 8,575 సెంటర్లలో కొనుగోళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని, చివరి ధాన్యం గింజను కొనుగోలుచేసేదాకా సెంటర్లను తెరిచే ఉంచుతామని తెలిపారు. రాష్ట్రంలో యాసంగిలో 141 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, 75 లక్షల టన్నులు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేసినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కేంద్రం కేవలం 52 లక్షల టన్నులకే అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 24 లక్షల టన్నులు కొనుగోలు చేస్తోందని వివరించారు. 13,000 వాహనాల్లో ధాన్యం మిల్లులకు తరలిస్తున్నారని, 2 లక్షల మంది సిబ్బంది అందుకోసం పనిచేస్తున్నారని వివరించారు. 2,008 రైస్‌మిల్లులు, 20.86 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీనాటికి రూ. 11,050 కోట్లు రైతులకు చెల్లించినట్లు చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కే కొంటామని అన్నారు. 60 లక్షల టన్నుల్లో 10 వేల టన్నులు తడిస్తే బాయిల్డు మిల్లులకు తరలించినట్లు వెల్లడించారు. ఇసుక, సిమెంటు లారీలను కూడా ధాన్యం రవాణాకు మళ్లించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గత పాలకులు పదేళ్లలో ఏటా సగటున రూ. 15 వేల కోట్ల ఎమ్మెస్పీ చెల్లిస్తే... తాము ఏడాదికి రూ. 49 వేల కోట్లు చెల్లిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం విధించిన టార్గెట్‌లో 50- 60 శాతమే కొనేవారని విమర్శించారు.

# హోర్ముజ్ దిగ్బంధనాన్ని ఎత్తేస్తున్నాం

**ఇరాన్‌తో ఒప్పందం దాదాపు ఖరారైంది: ట్రంప్ ప్రకటన**



**వాషింగ్టన్, మే 29: మీడియా టుడే**
హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఇరాన్ నౌకాశ్రయాలపై తాము కొనసాగిస్తున్న దిబ్బంధనాన్ని త్వరలోనే ఎత్తివేయబోతున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతంలో మోహరించిన తమ యుద్ధ నౌకలను ఉపసంహరిస్తామని శుక్రవారం తెలిపారు. ఇరాన్‌తో ఒప్పందం కొలిక్కి వచ్చిందని, త్వరలో అది అమల్లోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ట్రూత్ సోషల్‌లో ట్రంప్ శుక్రవారం సుదీర్ఘ పోస్టు పెట్టారు. 11 నెలల క్రితం ఇరాన్ అణు కేంద్రాలపై తమ బీ2 బాంబర్లతో దాడి చేసినప్పుడు శుద్ధిచేసిన యురేనియం అందులో నే ఉండిపోయిందని.. దానిని వెలికి తీసే సాంకేతికత ప్రపంచంలో అమెరికాకు, చైనాకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై ఇరాన్ వెంటనే స్పందించింది. తమ షరతులకు లోబడి మాత్రమే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుందని స్పష్టంచేసింది. ట్రంప్ ప్రకటన సగం నిజాలు, సగం అబద్ధాలతో కూడి ఉందని విమర్శించింది. కాగా, ట్రంప్ ప్రభుత్వంలో తన పరపతిని పెంచుకొనేందుకు పాకిస్థాన్ ఓ ప్రైవేటు లాబీయింగ్ సంస్థతో 1.2 మిలియన్ డాలర్లకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. వాషింగ్టన్‌కు చెందిన ఇర్విన్ గ్రేవ్స్ స్ట్రాటజీ గ్రూప్‌తో నెలకు 50 వేల డాలర్ల ఫీజు చెల్లించేలా రెండేళ్ల కాలానికి అమెరికాలోని పాక్ రాయబార కార్యాలయం ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందం ఈ నెల 1వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని తెలిసింది.

# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

**గ్రిడ్‌తో 18 గిగావాట్ల అనుసంధానం కోసం**
**రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు**
**ఆ కారిడార్‌తో విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతం**
**2,261 కిలోమీటర్ల మేర కొత్త లైన్లు**
**విద్యుత్ శాఖ సమీక్షలో అధికారుల నివేదన**
**సూర్యఘర్‌లో ఫస్ట్ రావాలని సీఎం నిర్దేశం**



**అమరావతి, మే 29 మీడియా టుడే**
రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి, ఆ మేరకు విద్యుత్తు నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన విద్యుత్‌శాఖ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే 6 నెలల ప్రణాళిక, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, పీఎం ఈడ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈపీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి తదితర అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగావాట్ల విద్యుత్తును, అలాగే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్తును ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎంకి వివరించారు. ఈ మేరకు 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగావాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు చెప్పారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రీన్ ఎనర్జీలో 160 గిగావాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు ఈ నెట్‌వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్తు మౌలిక సదుపాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 200 మెగావాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలరైజేషన్ ప్రక్రియను మొదలుపెట్టినట్టు అధికారులు సీఎంకి తెలిపారు. దీనిలో రెస్కో మోడల్ అనుసరిస్తున్నామన్నారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే నెట్‌జీరో విధానంలో హెల్త్ క్యాంపస్‌లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లు గుర్తించినట్టు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్తు భారం తగ్గుతుందని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. దీనిపై పూర్తిగా ఫోకస్ పెట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యం గా పెట్టుకున్నామని, వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు.

# వేశ్యావృత్తిలో ఉన్నవారిని వేధించొద్దు

**స్వచ్ఛందంగా ఉంటే అక్రమ రవాణా,**
**ఇతర కేసులు పెట్టొద్దు: సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ, మే 29: మీడియా టుడే**
స్వచ్ఛందంగా వేశ్యావృత్తిలో ఉన్నవారిని, అక్రమ రవాణాకు గురై బలవంతంగా వేశ్యావృత్తి (సెక్స్ ట్రాఫికింగ్)లో కూరుకుపోయిన వారిని ఒకేలా చూడొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పూర్తి సమ్మతితో వేశ్యావృత్తిలో ఉన్నవారిని ట్రాఫికింగ్ బాధితులుగా చూడొద్దని, అదే ట్రాఫికింగ్ అయితే 'సమ్మతి' అనేదే చెల్లదని స్పష్టం చేసింది. స్వచ్ఛందంగా వేశ్యావృత్తిలో ఉన్నవారిపై అక్రమ రవాణా, ఇతర సీరియస్ క్రిమినల్ కేసులు పెట్టి వేధించవద్దని పేర్కొంది. అదే సమయంలో ట్రాఫికింగ్ బాధితులకు గౌరవప్రదమైన పునరావాసం పొందే హక్కు ఉందని తేల్చి చెప్పింది. మహిళలు, బాలికల అక్రమ రవాణా, బలవంతపు వేశ్యావృత్తికి సంబంధించి 'బాధితుల రక్షణ ప్రణాళిక'ను అనుసరించాలని ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఇది తమ హృదయాలను స్పృశించిన కేసు అని.. దేశవ్యాప్తంగా ఈ ప్రణాళికను పాటిస్తారని ఆశిస్తున్నామని పేర్కొంది. మహిళలు, బాలికల అక్రమ రవాణా, బలవంతపు వేశ్యావృత్తి అంశంపై దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై భిన్నమైన కోణాల్లో సుదీర్ఘంగా విచారించిన సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. దీనిపై తరచూ విచారణ జరుపుతూ.. అమికస్ క్యూరీలుగా నియమితులైన న్యాయవాదులు, మహిళా, బాలల హక్కుల సంస్థలు, లీగల్ సర్వీసెస్ అథారిటీలు, వివిధ ప్రభుత్వ విభాగాల వాదనలు విని, సూచనలు, సలహాలు స్వీకరించింది. సెక్స్ ట్రాఫికింగ్ బాధితులు, ఆశ్రయ గృహాల పరిస్థితి, ట్రాఫికింగ్ నిరోధన చట్టాల అమలు, వాటి దుర్వినియోగం తదితర అంశాలను పరిశీలించి.. తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది.

# గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

**తొలి విడతలో 18,401 మందికి సీట్లు**

**హైదరాబాద్: మే 29 మీడియా టుడే**
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలోని సైనిక పాఠశాలలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నాన్-సీఓఈ, ఒకేషనల్ జూనియర్ కళాశాలలకు సంబంధించి ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల విద్యాసంస్థల్లో 19,740 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందుకోసం మే 15న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 39,052 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఫేజ్-1లో 18,401 మంది సీట్లు పొందారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 1,339 సీట్లు మిగిలి ఉన్నాయి. జూన్ ఒకటో తేదీ నుంచి ఇంటర్మీడియట్ కళాశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అయితే, ఫేజ్-1లో సీట్లు పొందిన విద్యార్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలతో జూన్ 7 లోపు సంబంధిత కళాశాలల్లో చేరాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. జూన్ 1 నుంచే కళాశాలలు పున:ప్రారంభం అవుతున్నందున, విద్యార్థులు నష్టపోకుండా మొదటి రోజు నుంచే వారిని కళాశాలలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

# మహిళాలకు పెద్దపీట వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంలో మహిళా వారోత్సవాలు సందర్భంగా**

**మహిళాలకు సంఘాల వడ్డీ లేని రుణం 4కోట్ల 37 లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాలకు అందజేసిన ఎమ్మెల్యే**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**

గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మెప్మా డ×ఖ్రా అర్బన్ గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాల లోన్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు ఎమ్మెల్యే, చైర్ పర్సన్‌లకు మెప్మా ఆర్పీలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారుఎమ్మెల్యే చేతుల మీదుగా మెప్మా మహిళా సంఘాల ఆర్పీలకు,మహిళా సంఘాల సభ్యురాలకు నాలుగు కోట్ల 37 లక్షల రూపాయల చెక్కును అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యతస్తు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందనారు అదేవిధంగా వివిధ రంగాలలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ మహిళలు ఆర్థికంగా ఎదగాలి మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం అన్ని విధాలుగా ఆర్థికంగా ఎదుగుతుందని తెలిపారు మహిళా పొదుపు సంఘంలో ప్రతి ఒక్కరు సభ్యులుగా ఉండాలి సభ్యులుగా లేనివారు కూడా త్వరలో సభ్యులుగా ఏర్పడి మహిళా సంఘం లో చేరి మహిళా సంఘాలు ద్వారా కుటీర వ్యాపారస్తులుగా మహిళలు అభివృద్ధి చెందాలి సీఎం చెప్పినట్లు మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళలు కోటీశ్వరులుగా కావడం జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో మహిళలను మహిళా సంఘాలలో సభ్యులు ఉన్నవారు మండలంలో పెట్రోల్ బంకులు, సోలార్, బస్సు కొనుగోలు చేసి మహిళా సంఘాల ద్వారా నడిపించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని కూడా మహిళలు ఆర్థికంగా బలోపితం కావాలని ఇండస్ట్రీలు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయడం జరుగుతుందనారు మహిళలు పెద్ద ఎత్తున 50 మంది కలిసి ఒక పెద్ద ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తే వ్యాపారం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా వివిధ రంగాల పై వ్యాపారాలపై మహిళలకు అవగాహన శిక్షణ కూడా ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాం అని అన్నారు ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని,గత 15- 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీ, ఏర్పాటు చేసుకుంటే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు మహిళా సంఘాలలో రుణాలు తీసుకొని వడ్డీ వ్యాపారం చేయడం వల్ల నష్టం జరుగుతుందని సూచించారు మహిళలు సూపర్ మార్కెట్లు, ఏర్పాటు చేసుకోనే విధంగా కొన్ని ఇండస్ట్రీలు కూడా ఏర్పాటు చేసుకునే విధంగా ఆలోచన చేయాలనారు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. మహిళలకు గ్రామీణ ప్రాంతాలలో ఎన్ఆర్జిఎస్ నిధుల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి అవకాశం కలుగుతుంది. పట్టణ ప్రాంతాలలో ఎన్ఆర్జిఎస్ ఉండదు కాబట్టి మున్సిపాలిటీ ద్వారా మాత్రమే అభివృద్ధి చెందడం జరుగుతుంది. అదేవిధంగా మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు కట్టడం వల్ల మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాంక్ లో కూడా మరింత ఎక్కువ రుణాలను ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3 లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు.మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా, వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని, పెట్రోల్ బంకుల నిర్వహణ తో కూడా లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా గద్వాల లో త్వరలోనే మహిళ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడు చులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగు తుందన్నారు.మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని,ఫలితంగా కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగంలోనైనా రాణిస్తారని, ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేస్తూ మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందనారు మహిళా సంఘాలలో సభ్యులు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందించడం జరుగుతుంది కాబట్టి రుణాలు తీసుకున్న మహిళలు వారి కుటుంబ అవసరాలకు వాడుకోకుండా ప్రభుత్వ నుంచి వచ్చిన బ్యాంకు ద్వారా వచ్చిన రుణాలను చిన్నచిన్న వ్యాపారాలను చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.గద్వాల పట్టణంలోని కొన్ని మహిళా సంఘాల పెద్ద సభ్యులు మహిళా సంఘాల ద్వారా వచ్చిన డబ్బులను తీసుకొని వడ్డీ వ్యాపారం చేయడం జరుగుతుంది. అని అన్నారు వడ్డీ వ్యాపారం వంటివి చేయరాదని సూచించారు.ప్రభుత్వం మహిళా సంఘాలు లోని సభ్యులైన మహిళల అభ్యున్నత కోసం రుణాలను ఇవ్వడం జరుగుతుంది కాబట్టి పేద మధ్య తరగతి మహిళలు కుటీర పరిశ్రమలు ఇండస్ట్రీలను వంటి ఏర్పాటు చేసుకొని మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించాలి అప్పుడు మహిళ అభివృద్ధి చెందినప్పుడు ఆ కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుంది అప్పుడు గద్వాల ప్రాంతం తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మహిళా సంఘాలకు మహిళలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారూ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ బాబర్,ముత్యాల లక్ష్మి, వేదవతి వెంకటేశ్వర రెడ్డి,నాగులు యాదవ్, రామలింగేశ్వర కాంప్లే చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు వంట భాస్కర్, రిజ్వాన్, సుదర్శన్, కో ఆప్షన్ నెంబర్,మున్సిపల్ కమిషనర్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణలు

**జూన్ 1లోగా వివరాలు పంపాలి: ఐటిడీఏ పీఓ రాహుల్**

**భద్రాచలం,మే29( మీడియా టుడే):**

నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు 25 రకాల వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో నిరుద్యోగ యువతను గుర్తించి జూన్ 1లోగా వారి వివరాలు పంపించాలని ఆదేశించారు.శుక్రవారం ఐటిడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జూమ్ సమావేశం నిర్వహించి మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు సెక్టార్లలో 2,500 మంది గిరిజన యువతకు 90 రోజులపాటు శిక్షణ అందించి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు కూడా అందజేస్తామని పేర్కొన్నారు.భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట కేంద్రాల్లో శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంబ్రాయిడరీ, టైలరింగ్, బ్యూటీషియన్ వంటి కోర్సులను మహిళలకు వారి ప్రాంతాల్లోనే నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పంచాయతీ కార్యదర్శి కనీసం 10 మంది నిరుద్యోగ యువతను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా 131



గిరిజన గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల వివరాలు, దరఖాస్తులు, మౌలిక వసతుల అవసరాలపై పూర్తి డాక్యుమెంటేషన్ చేసి ఐటిడీఏ కార్యాలయానికి పంపాలని ఎంపీడీవోలకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి జీపీఎస్, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేం దుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్దీపకం వర్క్‌బుక్, మెరుగైన విద్యా ప్రమాణాలు, క్రీడా సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి గిరిజన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జాబ్ కార్డుల ఆధారంగా మరింత మంది గిరిజనులకు ఉపాధి కల్పించాలని ఎంపీడీవోలకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలి.**

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు**

**కోదాడ మే 29 (మీడియా టుడే)-:**

కోదాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ లో ఉన్నరెండు నెలల జీతం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీలో అవుట్సోర్సింగ్ కార్మికులు గా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, వాటర్ సప్లై, ఎలక్ట్రీషన్ కార్మికులకు రెండు నెల పెండింగులో ఉన్న వేతన బకాయిలను చెల్లించాలని, పనిచేస్తూ చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని బట్టల కుట్టు కూలి, కొబ్బరినూనె, గ్లౌజులు, ఇవ్వాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులకు పాలకవర్గానికి విన్నవించిన ఫలితం లేకపోవడంతో నేడు సమ్మెలోకి దిగామని వారన్నారు. పాలకవర్గం లేకుండానే కొంతమంది కార్మికులను విధుల్లోకి తీసుకోవడం ఎలా సాధ్యమైందని వారు ఆవేదన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 28 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమానమే తన ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు 20 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె చేస్తున్న కార్మికుల వద్దకు మున్సిపల్



కమిషనర్ , మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కొంతమంది పాలకవర్గం సభ్యులు వచ్చి కార్మికులతో, కార్మిక సంఘ నాయకులతో చర్చలు జరిపి తక్షణం మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించడం జరిగిందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు. కార్మిక సంఘ నాయకులు కుడుముల గోపి, జె నాగరాజు, బ్రహ్మం కళ్యాణ్ వి దేవి ప్రసాద్, రాజు, జలీల్, నాగరాజు, ప్రసాదు, దేవిక, ధనమ్మ, మంగమ్మ, ముత్యాలమ్మ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి సి.ఐ సత్యనారాయణ గౌడ్



-మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా మే 29 :

ఆర్మూర్ పట్టణంలో రాంనగర్ పద్మశాలి సంఘం 5 వ తర్ప సంఘంలో జాతీయ అవార్డు గ్రహీత సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ ప్రజల అవగాహన కోసం ముఖ్య అతిథి సీఐ. సత్యనారాయణ గౌడ్ చేత కాలిని వాసులకు ప్రత్యేక పోలీస్ శాఖ వారు నిర్వహిస్తున్న మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా వారికి సైబర్ నేరగాళ్లు, మత్తు పదార్థాల నివారణ, సీసీ కెమెరాల ఉపయోగం, షి టీమ్ పై వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణ లో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎలాంటి ఇబ్బందులు ఉన్న 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు రక్షణగా ఉంటుందని, పట్వారీ తులసి సేవలు ఆదర్శం కావాలి అన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఆడేపు ప్రభాకర్, చౌకే లింగం, గణేష్, షి టీమ్ ఇంచార్జ్ విఘ్నేష్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా పోల సుధాకర్

-మీడియా టుడే ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా మే 29 :



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కు ఆర్మూర్ పట్టణానికి చెందిన పోల సుధాకర్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నియమించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ నియమించడం జరిగిందని పోల సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోల సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెడతానని తెలిపారు. మహాసభలకు వచ్చే ఆర్యవైశ్యులు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు. అందరూ సహకరించినట్లయితే సభలు విజయవంతం అవుతాయని తెలిపారు.

# అగ్నికి ఆహుతి అవుతున్న తాటి ఈత వనాలు

**జిల్లావ్యాప్తంగా 21 గ్రామాలలో 50 వేల పైచిలుకు చెట్లు..**

**వేసవికాలం వస్తేనే బిక్కుబిక్కుమంటున్న గౌడ సోదరులు..**

**ప్రకృతి వైపరీత్యమ..? పట్టుబట్టి చేస్తున్నారా...?**

**జగిత్యాల మీడియా టుడే- మే 29**



జగిత్యాల జిల్లాలో తాటి ఈత వనాలపై ప్రకృతి కన్ను ఎర్ర చేసిందా..? లేక కావాలనే పట్టుబట్టి ఎవరైనా చేస్తున్నారా.ముఖ్యంగా వేసవి కాలం పంట దిగుబడి తర్వాత రైతులు పొలాలకు నిప్పు పెట్టడం వలన ఈ సంఘటనలు జరుగుతున్నాయని అంతేకాకుండా ఇలా నిప్పు పెట్టడం వలన భూమిలో క్రిమి కీటకాలు నశించి నేల సారవంతం నుండి ఎడారిగా మారే ఆస్కారం ఉంది.. అందువలన రాబోయే రోజులలో నెలలు వ్యవసాయానికి అనుకూలంగా ఉండవని గౌడ సంఘాల ప్రతినిధులు మరియు ప్రముఖ వైద్యులు చంద్రశేఖర్ గౌడ్ అంటున్నారు..ప్రతి వేసవికాలంలో రెండు లేదా మూడు గ్రామాలలో నామాత్రంగా చెట్లు అగ్నికి ఆహుతి అవడం సాధారణ విషయమే.. కానీ ఈ వేసవికాలంలో ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 21 గ్రామాలలో 50 వేల పై చిలుకు ఈత ,తాటి వనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి..ప్రతిరోజు కల్లు అమ్ముకొని వాటిపై వచ్చిన డబ్బులతో కుటుంబ భారాన్ని మోసే గౌడ కులస్తులకు ఇప్పుడు ఇది ఒక పెద్ద గుదిబండగా మారింది.. ఇదిలాగే కొనసాగితే రానున్న దశాబ్దకర కాలంలో గౌడ కులవృత్తి కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు.ప్రభుత్వమే ఆదుకోవాలీ.. ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్..తాటి వనాలు దగ్ధమవడంతో, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు తమ కుల బంధువులను ఆదుకునేందుకు చొరవ తీసుకోవాలని ప్రభుత్వం తరఫున ఎన్ని ఎకరాలు కాలిపోయింది నివేదిక తీసుకొని ప్రభుత్వం తరఫున ఎకరానికి ఎంత ఎక్స్ గ్రేషియో చెల్లిస్తే మేలు చేకూరుతుందో ఆలోచించాలి..ఉద్యోగులు రాలేవని దిగులు చెందలేదు.. గీత కార్మికుడు..డిగ్రీ ,పీజీ బీఈడీ పూర్తి చేసి కూడా ఉద్యోగాలు రాలేదని దిగులు చెందకుండా కులవృత్తిని నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్నామని ఇలా ఈత దాటివనాలు అగ్నికి ఆహుతి అవడం వలన కుటుంబ పోషణ ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు..

# కొలువు తెచ్చిన గౌరవం

## హైడ్రా ఉద్యోగంతో వచ్చిన ఆత్మవిశ్వాసం - హైడ్రా ఈగల్ టీమ్గా ప్రత్యేక గుర్తింపు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 29:**
హైడ్రాలో ఉద్యోగం... ట్రాన్స్జెండర్ల జీవితాల్లో కొత్త వెలుగులు తెచ్చింది.కొలువు తెచ్చిన గౌరవం.. వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఇక వారు వెనక్కి చూడడంలేదు. విధులు ఎక్కడైనా.. ఎప్పుడైనా సిద్ధమంటున్నారు .చెరువులు, నాలాల కబ్జాలను తొలగించడంలో భాగస్వామ్యమౌతున్నారు. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడడంలో ముందుంటున్నారు. మొత్తం 16 మంది ట్రాన్స్జెండర్లకు హైడ్రా అవకాశం కల్పించింది. ఇందులో ట్రాన్స్ ఉమెన్ 11 మంది ఉంటే.. ట్రాన్స్మెన్ ఐదుగురున్నారు.ఆక్రమణదారులు ఎంతటి వారైనా వెరవకుండా..విధులు నిర్వహించి ప్రజా ఆస్తులు కాపాడడంలో భాగస్వామ్యమౌతున్నారు. హైడ్రా (న్ణ=ూూూ)లో మాకు దక్కిన ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాదు.. మా జీవితాలకు కొత్త గుర్తింపు అని అంటున్నారు. హైడ్రా యూనీఫామ్ వేసుకోవడం గౌరవంగా భావిస్తున్నామని అంటున్నారు. “హైడ్రా ఈగల్ టీమ్” గా నామకరణం చేసి..విధుల్లో భాగస్వామ్యులను చేయడం ఎంతో సంతోషంగా ఉందని ట్రాన్స్జెండర్లు చెబుతున్నారు.హైడ్రాఈగల్ టీమ్గా సేవలు..కబ్జాదారులు ఎంతటి వారైనా.. హైడ్రా వెనుకడుగు వేయదు.హైడ్రా ఇచ్చిన ధైర్యంతో ఈగల్ టీమ్ పని చేస్తోంది. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం,ఐలాపూర్లో 862 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడడంలో ట్రాన్స్జెండర్లు చురుకైన పాత్ర పోషించారు. ఇటీవల మాదాపూర్ లో ఈదులకుంట కాపాడడంలో చురుకైన పాత్రపోషించారు. ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి పరిస్థితిని సర్దిచెప్పడం, అధికారులు-- ప్రజల మధ్య సమన్వయం చేయడం వంటి పనుల్లో వారు ప్రత్యేక పాత్ర పోషించారు. వారిలో సహనం ఎక్కువ.భావోద్వేగాలను అర్థం చేసుకునే గుణం ఉంది. అందుకే ఫీల్డ్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారు అని హైడ్రా అధికారులు ప్రశంసిస్తున్నారు. హైడ్రాలో పనిచేస్తున్న చాలామంది ట్రాన్స్జెండర్లు ఇప్పుడు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. నెల జీతం వస్తోంది. సమాజంలో గౌరవం పెరిగింది. ముఖ్యంగా “మేము కూడా పనికి పనికొచ్చే వాళ్లమే” అన్న నమ్మకం వారిలో బలపడింది.

**మా జీవితాల్లో వెలుగులు:**
గాయత్రి –మా జీవితాల్లో డబ్బుకంటే గౌరవమే ముఖ్యమైంది.ఇప్పుడు హైడ్రా యూనిఫాం వేసుకుని బయటికి వెళ్తే గౌరవంగా ఉంది. అది మా జీవితంలో పెద్ద మార్పు. “అవకాశం ఇస్తే ట్రాన్స్జెండర్లు ఏ రంగంలోనైనా రాణిస్తారు.” హైడ్రాలో మా విధులు అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. హైడ్రాలో అధికారులతో పాటు.. ప్రతి ఒక్కరూ మాకు సహకరిస్తున్నారు. విధులు నిర్వర్తించడంలో సమానంగా చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, హైడ్రా కమిషనర్కు ధన్యవాదాలు. హైడ్రాతో ప్రత్యేక గుర్తింపు: రుచిత – ప్రకృతిలో అందరూ భాగమే. ఆ ప్రకృతిని రక్షించడంలో మేము భాగస్వామ్యమయ్యాం. పార్కులు, చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడంలో మా వంతు పాత్ర పోషిస్తున్నాం. హైడ్రాలో పని చేయడంతో మాకు ప్రత్యేక గుర్తింపు లభించింది. హైడ్రా అంటే ప్రజలకు ఎంతో విశ్వాసం.. ఆ సంస్థలో మేము భాగస్వామ్యం అవ్వడంచాలా సంతోషంగా ఉంది.బాధ్యతగా వ్యవహరిస్తున్నాం: తాన్వీరాయ్ – భిక్షాటన చేసుకుంటూ జీవితాలు వెల్లదీసేవాల్లం. ట్రాన్స్జెండర్లంటే ఇంతకుముందు ఎక్కడికి వెళ్లినా ఎగతాళి చేసేవారు.పని అడిగితే తిరస్కరించేవారు. కానీ ఇప్పుడు యూనిఫాం వేసుకుని విధులకు వెళ్లినప్పుడు అందరూ గౌరవంగా మాట్లాడుతున్నారు.

# గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తాం

**నూతన బోర్ మోటార్ ప్రారంభం - గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం**

**మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్**



**మర్కూక్ మే 29(మీడియా టు డే )**
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని శివార్ వెంకటాపూర్ గ్రామంలో 1వ వార్డు లో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ పాలక వర్గ సభ్యులతో కలిసి నూతన బోరుమోటార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేస్తామని గ్రామంలో నీటి ఎండడి లేకుండా చూస్తామని అన్నారు.గ్రామంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్నటువంటి తదితర ఏ సమస్యలైన తమ దృష్టికి తీసుకురావాలంటూ గ్రామ ప్రజలకు తెలిపారు.గ్రామ అభివృధియే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మానస ప్రకాష్,పుట్ట కిష్టయ్య,గుర్రాల రాజు, గుర్రాల నరేష్,సంపత్, సత్తయ్య ఇంద్రమ్మ,లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు విస్తరించాలి




**రాయికల్-మీడియా టుడే-మే 29:**
లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు విస్తరించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు అన్నారు. రాయికల్ పట్టణంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో... దాతలు ఎనగంటి రాములు, తంగెళ్ల రమేష్ ల సహకారంతో రెండు నూతన బాడీ ఫ్రీజర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంక మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లను, కోఆప్షన్ మెంబర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొడుగం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ మోర హనుమాన్లు, డిసిలు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, కాటిపల్లి రాంరెడ్డి, కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, భుక్యా రాకేష్, పుర్రె శ్రీధర్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మచ్చ శేఖర్, బొమ్మకంటి నాగరాజు, కునారపు భూమేష్, సుధావేణి మురళి, దాసరి గంగాధర్, ఆదిరెడ్డి, గంప ఆనందం, వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, కుర్మ సుదర్శన్, కొయ్యడి మైపాల్, గంట్యాల ప్రవీణ్, కనపర్తి శ్రీనివాస్, వాసం స్వామి, సామల్ల సామల్ల, ఆడెపు రాంప్రసాద్, ఎర్ర సుమన్, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లోనే చిన్నారులను చేర్పించాలి మున్సిపల్ చైర్మన్ :కుమార్ గౌడ్



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో , మే 29:**
చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని గుమ్మడి దల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అన్నారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో మండల అంగన్వాడీ ఇన్చార్జి కవిత ఆధ్వర్యంలో గురువారం పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో దోహదపడుతుందని తెలిపారు.అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గర్భిణులకు తొలి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు కాలం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమయంలో పోషకాహారం, క్రమం తప్పని వైద్య పరీక్షలు, తల్లి-శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, శ్రీచూర్ణం చక్రపాణి, సద్ది జయపాల్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి, మహేష్, అంగన్వాడీ టీచర్లు పోచమ్మ, పుష్పమ్మ, శైలజ, మంగమ్మ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.



# చిలుకలూరి పేట వెంకటసాయి పొగాకు కంపెనీ యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకోండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎా.రామచంద్రారెడ్డి**

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పోలీస్ స్టేషన్లో చిలుకలూరి పేట వెంకటసాయి పొగాకు కంపెనీ పైన ఫిర్యాదు చేయడం జరిగినది జోగులాంబ జిల్లాలో పలు మండలాల రైతులు గత సెప్టెంబర్ నెలలో విజయవాడ చిలకలూరిపేటకు సంబంధించిన ఒక పెద్ద వ్యాపారి పొగాకు కంపెనీ ద్వారా అయిజ గట్టు కర్ణాటక ప్రాంతాల రైతులకు పొగాకు సంబంధించి ఒప్పందం జరిగినది ఏమిటంటే మీరు మా కంపెనీకి సంబంధించిన పొగాకు పండించినట్లయితే ఆకంపెనీ కంటే రెండు వేల రూపాయలు కింటానికి ఎక్కువగా ఇస్తామని అబద్ధాలు చెప్పి నేరుగా రైతుల దగ్గరికి వచ్చి వారికి సంబంధించిన పొగాకు ఇచ్చి క్వింటానికి మా కంపెనీ 28 వేల రూపాయలు ఇస్తామని అన్నారు ఆరోజు చెప్పి ఈరోజు సరైన విధంగా పొగాకు లేదని 5000, 6000 ,19000 క్వింటా ధర మాత్రమే అని ఈరోజు రైతులకు చెప్పడం జరుగుతున్నది ఆరోజు చెప్పినది వేరు ఈరోజు చెప్తున్నది వేరు గతంలో 28000 క్వింటానికి ఇస్తామని చెప్పి ఈరోజు సరుకు బాగాలేదని తక్కువ ధరకే తీసుకుంటామని అది కూడా 30% తీసుకొని పండించిన పంటలు డెబ్బై శాతం రిటర్న్ తీసుకువెళ్లండి అని రైతులకు తలతిక్కుడు సమాధానం చెబుతున్నటువంటి ఈ పొగాకు కంపెనీవారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతుల తరఫున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి తెలిపారు 500 ఎకరాలలో ఈరోజు పొగాకు రైతులు పంట పండించడం జరిగినది తీరా చూస్తే ఈ విధంగా చెప్పడం చాలా బాధాకరం వారికి ఎకరానికి 180000/-



వేల రూపాయలు వచ్చే విధంగా చెప్పి నేడు సగం కూడా వచ్చే పరిస్థితి లేదనారు ఇది ఎంతవరకు కరెక్టు అని ఈ విధంగా పొగాకు రైతులు ఆవేదన చెందడం జరిగినది రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నాయకులు అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినదనారు గతంలో చెప్పిన విధంగానే రైతులకు ధర ఇవ్వాలి కాట ఐన తర్వాత 4 రోజులలో అకౌంట్ లో డబ్బులు వేయాలని లేనిపక్షంలో మీ కంపెనీ ఎక్కడైతే ఉందో మీ కంపెనీ దగ్గరకు వచ్చి మాకు వచ్చే సొమ్మును కచ్చితంగా న్యాయపరంగా తీసుకుంటామని రైతులు అయిజ పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ నాయకులు తూముకుంట అంజి లక్ష్మన్న పెద్ద శివలింగన్న సోమేశు కృష్ణ భారీ మొత్తంలో పొగాకు రైతులు పాల్గొనడం జరిగినది.

# మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**జూలూరుపాడు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ అంకిత్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే29(మీడియా టుడే):**
జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం జూలూరుపాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో నిల్వ ఉంచిన మొక్కజొన్నకు ఎలాంటి నష్టం జరిగిందా అనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టడంతో మొక్కజొన్నకు ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు కలెక్టర్కు వివరించారు. కేంద్రంలో నిల్వ ఉంచిన మొక్కజొన్న బస్తాలు, నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ప్రస్తుతం ఉన్న నిల్వలు, లోడింగ్ పురోగతిపై ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో 3,600 మొక్కజొన్న బస్తాలు ఉండగా, ఈరోజే మొత్తం లోడింగ్ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోళ్లు, రవాణా ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు గోదాములకు తరలించిన నిల్వల వివరాలు అడిగి తెలుసుకోగా, సుమారు 28 వేల బస్తాలను ఇప్పటికే తరలించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

**నడిగూడెం, మే 29(మీడియా టుడే)-:**
తెల్లబెల్లి గ్రామంలో ఒక్కటి మరియు రెండు, మూడు వార్డులో ఉన్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కారం చేయుటకు ఈరోజు 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మరియు నాలుగు స్తంభాలను మన గౌరవనీయులైన శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి మరియు విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో ఈరోజు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది... ఇందులో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ నలమాద వీరబాబు , రౌతు వీరేంద్ర వర్మ, బడేటి నాగరాజు, జక్కుల గోపి, దొడ్డ నరేష్, యస్ కె రియాజ్, బడేటి వెంకటేష్, శివంది విజయ్, బడేటి మహేష్, నెమ్మది స్వామి..గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మహిళా సాధికారతకు వేదికగా ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

మెదక్ జిల్లా కేంద్రం లో గాంధీ నగర్ ఏరియాలో తుది దశకు చేరుకున్న ఇందిరా మహిళా శక్తి భవన సముదాయ పనులను కలెక్టర్ పరిశీలనమెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలంగాణలో మహిళా సాధికారతకు వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని. ధ్యాన్చంద్ చౌరస్తా ఏరియా దగ్గర ఉన్న గాంధీనగర్ ఏరియాలో నిర్మాణం తుది దశకు చేరుకున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో మంజూరై ఇందిరాస్ మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టి తుది దశకు చేరుకుందని ఇంకా మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, మహిళల శిక్షణకు, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనాన్ని ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక వసతుల పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పరిశీలనలో పంచాయతీ రాజ్ ఈఈనరసింహులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ

## వృత్తి వికాస కార్యక్రమంలో శిక్షకులుగా ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 29 :**

సహజంగా భౌతికశాస్త్రం అంటే విద్యార్థులకు కొంచెం సంకోచం ఉంటుంది. ఆ భావనను పూర్తిగా మార్చివేసి, విద్యార్థుల మక్కువను చూరగొనే పాఠ్యాంశంగా దానిని మలచాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సంకల్పించింది. దానికోసం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని, భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమాన్ని (ఆర్పీడీపీ) జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేట్ (ఐపీఏ) సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, సమకాలీన బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గదులలో శాస్త్రీయ జిజ్ఞాస, చురుకైన అభ్యాసం, భావనా స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించే వినూత్న బోధనా పద్ధతుల కోసం పెరుగుతున్న అవసరాన్ని తీర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒకచోట చేర్చి, ఇందులో పాల్గొనే వారికి భౌతికశాస్త్రంలోని అధునాతన భావనలు, ఆధునిక విద్యా సాధనాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, అనుకరణలు, ఐసీటీ ఆధారిత బోధన, విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తారు. గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు చెందిన అధ్యాపక బృందం బోధనా పద్ధతులు, అభ్యాసన సిద్ధాంతాలపై ప్రత్యేక సెషన్లను కూడా నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని లక్ష్యాన్ని మరింత సుసంపన్నం చేయనుంది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, ప్రయోగాత్మక ప్రదర్శనలు, స్వయంగా తయారు చేసుకునే భౌతిక శాస్త్ర కిట్లు, తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మూల్యాంకన పద్ధతులు



వంటి అంశాలు ఉంటాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంత రామకృష్ణ; విశిష్ట విజిటింగ్ ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా; ఐఐటీ మద్రాసు ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్; బెంగళూరులోని ఐఐఎస్ సీకి చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్ వంటి నిపుణులు పాల్గొంటారు. అలాగే గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ జి.రవి కుమార్; బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు; మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రొఫెసర్ వనజ, ముంబైలోని టాటా ప్రాథమిక పరిశోధనా సంస్థ, హోమీ భాభా విద్యా సంస్థకు చెందిన ప్రొఫెసర్ దీపాచారి తదితరులు పాల్గొని, సదస్యులకు తగిన మార్గదర్శనం చేయనున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి భౌతిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల కోసం ఉద్దేశించారు. భౌతికశాస్త్ర విద్యలో ఉత్తమ పద్ధతులు, వినూత్న విధానాలను పంచుకోవడానికి ఒక సహకార వేదికను సృష్టించడం దీని లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమ్వనకర్తలు షామాబీ (77802 74121) లేదా గోపీకృష్ణ (87120 18815) లను సంప్రదించవచ్చు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి




**ములుగు జిల్లా మే29(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా నుంచి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఏ ఈ ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎలక్షన్ తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా ఎన్‌టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ - 2026

## ధనిష్ట బత్తుల కి "ఎన్‌టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్ - 2026" ప్రదానం

**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మే 29)**



తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) 103వ జయంతి సందర్భంగా నిర్వహించిన "ఎన్‌టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్స్ - 2026" కార్యక్రమం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.ఫిలింనగర్‌లోని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ) వేదికగా ఎఫ్‌టిపిసి ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రముఖులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నందమూరి కుటుంబ సభ్యులతో పాటు సినీ, రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ధనిష్ట బత్తుల కి "ఎన్‌టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డ్ - 2026" ప్రదానం చేశారు. ప్రస్తుతం ఆయన విజయవాడలోని నాగార్జున హాస్పిటల్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సి ఓ ఓ )గా సేవలందిస్తున్నారు.హాస్పిటల్ పరిపాలన, నాణ్యత ప్రమాణాల అమలు, రోగి భద్రత, ఆరోగ్య సేవల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ఈ పురస్కారం అందజేశారు.ఈ అవార్డు అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని శ్రీ ధనిష్ట బత్తుల తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. అలాగే నాగార్జున హాస్పిటల్ యాజమాన్యం, సహచర సిబ్బంది, కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరం



**నడిగూడెం, మే 29 (మీడియా టుడే)-:**

గోలి లక్ష్మమ్మ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని బృందావనపురం గ్రామ మాజీ ఎంపీటీసీ గోలి సునీత అత్త గోలి లక్ష్మమ్మ మృతి చెందడంతో శుక్రవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయకర్త అనంతల ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్, వార్డు సభ్యులు కంభంపాటి నాగేశ్వరరావు, పుట్టా సీతయ్య,మేకల వీరబాబు, ఎస్కె జలీల్, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు

# జీసీసీ సిబ్బందికి కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు

## పారదర్శకంగా నిర్వహణ: ఐటిడీఏ పీఓ రాహుల్



**భద్రాచలం,మే29( మీడియా టుడే):**

గిరిజన సహకార సంస్థ (జీసీసీ) హైదరాబాద్ జీఓ--38 ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన ప్రాథమిక సహకార సంఘాల్లో (జీసీసీ) పనిచేస్తున్న సేల్స్‌మెన్లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించినట్లు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.శుక్రవారం ఐటిడీఏ కార్యాలయంలో జీసీసీ అధికారులు, సిబ్బంది కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఈ బదిలీల ప్రక్రియ చేపట్టారు. జీసీసీ పరిధిలోని ఐదు సొసైటీల డీఆర్ డిపోల్లో మొత్తం 28 మంది సిబ్బంది పనిచేస్తుండగా, ప్రభుత్వ నిబంధనల మేరకు 40 శాతం కోటాలో 11 మందికి బదిలీలు చేసినట్లు తెలిపారు.బదిలీల ప్రక్రియలో వికలాంగులు, వైద్య కారణాలు ఉన్న సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. సేల్స్‌మెన్లు, ఎంసీడబ్ల్యూ వర్కర్లు, డ్రైవర్లకు వారి అభిరుచులను పరిగణనలోకి తీసుకుని కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించినట్లు వివరించారు.ఎలాంటి పొరపాట్లు, అవకతవకలకు తావులేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో బదిలీల ప్రక్రియ నిర్వహించామని, సిబ్బంది సంతృప్తి చెందేలా చర్యలు తీసుకున్నామని పీఓ రాహుల్ తెలిపారు.

# వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు అల్పాహారం పంపిణీ

**నడిగూడెం, మే 29 ( మీడియా టుడే)-:**



బాస్కెట్బాల్ జాతీయ కోచ్ హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నడిగూడెం గ్రామానికి చెందిన షేక్ ఇసాక్ నడిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ,జాతీయ స్థాయి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు కబడ్డీలో క్రీడాకారులకు ఉచిత శిక్షణ అందజేస్తున్న పీడీ నాగేశ్వరరావును ఈ సందర్భంగా ఇసాక్ సత్కరించారు కార్యక్రమంలో మల్లవరం అంజన్ ,శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి 'చేయూత' ఆర్థిక సహాయం

## మానవత్వం చాటుకున్న ఫౌండేషన్ సభ్యులురొయ్యూరు

## ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం



**శంకరాజుపల్లి మే29(మీడియా టుడే)**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ రొయ్యూరు - శంకరాజుపల్లి చేయూత ఫౌండేషన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన వలస వెంకటలక్ష్మి గారు ఈ నెల 22వ తేదీ శుక్రవారం నాడు అకాల మరణం చెందారు. ఆమె మరణవార్త తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచారు.పరమపదించిన వెంకటలక్ష్మి గారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు తక్షణమే స్పందించారు. ఆ బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో, మృతురాలి కుమారుడైన వలస రామచందర్ గారికి ఫౌండేషన్ తరపున 50 కేజీల బియ్యం మరియు రూ. 2,000 నగదును తక్షణ ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ మానవతా సేవా కార్యక్రమంలో దేవులపల్లి సమ్మయ్య, తీగల క్రాంతి కుమార్, ఆవుల రమేష్, అల్లంల చంటి, అంతటి సంతోష్, తాండ్ర నరేందర్, తాండ్ర మహేష్, వలస నాగరాజు, వలస సత్యం (కారోబార్), హరి శేఖర్, హరి సాయి, పెద్ది సందీప్ మరియు చేయూత సహాయనిధి సభ్యులు పాల్గొన్నారు.కష్టకాలంలో ఉన్న పేద కుటుంబాన్ని చేరదీసి, సకాలంలో సహాయం అందించిన చేయూత ఫౌండేషన్ సభ్యుల ఉదారతను, వారి సేవా నిరతిని శంకరాజుపల్లి గ్రామ ప్రజలు మరియు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

# పెద్దకంజర్ల మల్లన్న స్వామి, బీరప్ప దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 29 :**
ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయాల నిర్మాణాలను సొంత నిధులతో అతి త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం పెద్ద కంజర్ల గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పుర ప్రముఖులతో కలిసి ఆలయ నిర్మాణాలను పరిశీలించారు. గతంలో ఆలయ నిర్మాణాల కోసం 10 లక్షల రూపాయల విరాళాలు అందించినట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో ఆలయ నిర్మాణాలు పూర్తి చేసేలా 40 లక్షల రూపాయల విరాళం అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ఫంక్షన్ హాల్, మైనార్టీ ఫంక్షన్ హాల్స్ బ్యాలెన్స్ పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. చిన్న కంజర్ల రహదారిని సైతం విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నూతన దేవాలయాలు, మసీదులు, ఆశిర్ఖానాలు, చర్చిలను సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.



**ఐనోలు సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక**
ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయాలని.. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నివేదిక రూపంలో తనకు అందించాలని.. త్వరలో గ్రామంలో పర్యటించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమా బేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రక్త, నేత్ర, అవయవ, శరీర దానానికి మేము సిద్ధం

### డోమ్నిక్స్ స్కూల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆదర్శ నిర్ణయం



**మందమర్రి / మీడియా టుడే మే 29, 2026:**
20 ఏళ్ళ కిందట ఒకే గదిలో కూర్చొని పాఠాలు విన్న విద్యార్థులందరు ఒక్కటయ్యారు. తమ చిన్ననాటి తీపి గురుతులు నెమరేసుకున్నారు. తమకు పాఠాలతో పాటు, విలువలు, సమాజం పట్ల అవగాహన నేర్పి తాము జీవితంలో చక్కగా స్థిరపడడానికి దోహదం చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అంతే కాదు సామాజిక స్ఫూర్తితో విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఉపాద్యాయుడు సి. బాబ్జి సూచన మేరకు తాము, తమ కుటుంబంలో అకాల మరణం చెందినట్లయితే తమ దేహాలు చెత్తలో కలవకుండా తమ అవయవాలు, నేత్రాలు, శరీరాలు దానం చేస్తామని, నిరంతరం రక్తదానం చేస్తామని ప్రతినబూని చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. 2005-06 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం మందమర్రి, పాత బస్టాండులోని తమ పూర్వ పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ్ వేణు,ఉపాధ్యాయులు విజయ్ కుమార్,బాబ్జి,అంజద్, రాజేందర్,హకీమ్ లను ఘనంగా సన్మానించారు. 20 సంవత్సరాల అనంతరం ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివిన రోజుల్లో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆటాపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

### సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) - ధరల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం

### కేంద్ర ప్రభుత్వంపై ఆర్. మధుసూదన్ రెడ్డి విమర్శలు.

**మణుగూరు,మే29( మీడియా టుడే):**
పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ధరల పెంపుకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, మే 15 నుంచి మే 25 వరకు కేవలం పది రోజుల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందని ఆరోపించారు. పెట్రోల్‌పై రూ. 7.38, డీజిల్‌పై రూ. 7.52 పెంచడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా చార్జీలు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు సైతం భారీగా పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ధరల పెంపు ప్రభావంతో సామాన్య ప్రజల జీవనం మరింత కష్టతరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, పెంచిన పెట్రోల్,



డీజిల్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు జెల్లా అశోక్, ఆకుల సత్యనారాయణ, పి. సంజీవరెడ్డి, వంశీకృష్ణ, సతీష్ బాబు, జంపయ్య, సుధాకర్, పీవీ శ్రీనివాస్, చెట్టుపల్లి నాగేశ్వరరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# దిగుబడి పెరగడంతోనే ధాన్యం కొనుగోలులో జాప్యం

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

### రైతుల పేరుతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ

### - రైతుల ధాన్యం చివరి గింజ వరకు కొంటామని భరోసా

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**
మెదక్ జిల్లా, వెల్దుర్తి: గతంతో పోలిస్తే ఈసారి పంట దిగుబడి ఎక్కువగా రావడంతోనే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అవుతున్నాయని, దీనిని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.రైతులు లేకుండానే కేవలం పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధర్నాలు చేస్తున్నారు. రైతుల కష్టాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదు అని ఆయన మండిపడ్డారు.రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. అకాల వర్షాలతో రైతులకు నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తూప్రాన్‌లో పెద్ద గోదాంను అద్దెకు తీసుకొని అక్కడికి ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో రాజకీయాలు పక్కనపెట్టి అందరూ సహకరించాలి. రైతులను రెచ్చగొట్టే కార్యక్రమాలు మానుకోవాలి" అని ప్రతిపక్ష నేతలకు



ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జీతయ్యగారి కృష్ణ, మైసయ్య, బంజే రవి, శివలింగం, నవీన్ యాదవ్, శేరిల్లా గ్రామ అధ్యక్షుడు బండ దాకుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామన్నంత చటర్జీ జయంతి వేడుకలు




**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**
రామనంద చాటర్జీ 161వ జయంతి కార్యక్రమం కౌడిపల్లి మండల కేంద్రంలో ఆయన పేరు మీద నిర్వహిస్తున్న రామనంద చటర్జీ ప్రెస్ అధ్యక్షుడు నాగరాజ్ చారి మరియు తోటి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆయన161వ జయంతిని ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, హాజరై జయంతి కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. అనంతరం జర్నలిస్టులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులకు జర్నలిస్టులు శాలువలలు, మేమొంటులతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆయన గొప్ప వ్యక్తి స్వతంత్రం కంటే ముందే బ్రిటిష్ వారి కాలంలోనే ఫాదర్ ఆఫ్ ఇండియన్ జర్నలిస్ట్ అని పిలిచేవారు అన్నారు. జర్నలిజంలో కర్త, కర్మ, క్రియ అన్నిటికీ రమానంద చాటర్జీ యే, ఆనాటి స్వతంత్ర ఉద్యమ బ్రిటిష్ కాలం లోనే ముందు వరుస కార్యక్రమం లో చురుకుగా పాల్గొనేటి వ్యక్తి రమనంద చాటర్జీ అని కొనియాడారు...కార్యక్రమం లో బి ఆర్ స్, బీజేపీ నాయకులు వీరి, వీరిగా పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**
ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధుమోహన్ అన్నారు. ధరూరు మండలం భీంపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలన్నారు. కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసేందుకు తేమ శాతంను పరిశీలించి ఎప్పటికప్పుడు తూకం చేసి మిల్లులకు తరలించాలని సంబంధిత కేంద్రం ఇన్చార్జీలకు సూచించారు. లారీల కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అదేవిధంగా రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ధాన్యం కొనుగోలు చేసిన రోజే ఓపిఎంఎస్ ను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ధరూరు తహసిల్దార్ నందిని కేంద్రం సిబ్బంది తదితరులు

# వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులపై ప్రత్యేక శిక్షణ

### పోలియో, మీజిల్స్ గుర్తింపు--నియంత్రణపై అవగాహన

### వ్యాధుల నిర్మూలనలో వైద్యాధికారుల కీలక పాత్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే29(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, యూఎఫ్‌డబ్ల్యూసీల వైద్య అధికారులకు వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధులు పై అవగాహన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా పోలియో, మీజిల్స్ (మసూచి) వంటి వ్యాధుల లక్షణాలు, అనుమానిత కేసులను గుర్తించే విధానం, వెంటనే చేపట్టాల్సిన విచారణ ప్రక్రియ, నమూనాల సేకరణ, ఫాలోఅప్ చర్యలు, వ్యాధి నియంత్రణ చర్యలు నివేదికల సమర్పణ విధానాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల నిర్మూలన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి వైద్య అధికారి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అనుమానిత కేసులను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో టీకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ప్రతి చిన్నారికి పూర్తి స్థాయిలో వ్యాధి నిరోధక టీకాలు అందేలా చర్యలు తీసుకోవడం వైద్య సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని, నిర్లక్ష్యం లేకుండా ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డా. ప్రసాద్ (పీఓ--ఐడీఎస్పీ), డా. ప్రతాప్ (పీఓ--సీహెచ్ఐ), డా. రాకేష్ (పీఓ--ఎంహెచ్ఎన్), డా. దినేష్ (పీఓ--ఎన్‌సీడీ), డా. హరీష్ (పీఓ--డీటిటి)తో పాటు జిల్లా పరిధిలోని అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, యూఎఫ్‌డబ్ల్యూసీల వైద్య అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి**

**కలెక్టర్ ప్రతిమా సింగ్.**



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

శుక్రవారం కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ యూనస్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్‌లో మౌలిక వసతుల కోసం ఎమ్మెల్యేకు వినతి

**- సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరిన స్థానికులు**



**మణుగూరు,మే29( మీడియా టుడే):**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ ప్రజలు తమ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కోరారు.ఈ మేరకు కాలనీ వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సుందరయ్య నగర్‌లో సుమారు 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నప్పటికీ ఇప్పటికీ సీసీ రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో సామల శ్రీనివాస్ ను పరామర్శించిన కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 29 :**

హైదరాబాద్ పంజాగుట్టలోని సువిధ హాస్పిటల్ రీహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన సామల శ్రీనివాస్ ను శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్, డాక్టర్ సెల్ అడ్వయిజర్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు.ఇటీవల విధులు ముగించుకొని బైక్ పై ఎరడపల్లి మీదుగా కేశవపట్నం వెళుతుండగా జరిగిన ప్రమాదంలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలై హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ కు సంబంధించిన వైద్య నివేదికలను ఆయన పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీసీ బత్తిని శ్రీనివాస్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, హనుమంతు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**ధాన్యం రవాణాకు మరిన్ని అదనపు వాహనాలను కేటాయించాలి**

**కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు, వాహనాలను సిద్ధంగా ఉంచాలి**

**ఇసుక ట్రాక్టర్లను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలి**

**కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలి**

**కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

శుక్రవారం, జిల్లా కలెక్టర్ క్యాంప్ మీటింగ్ హాల్లోధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 63,869 రైతుల నుండి 2,97,719.360 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు45,458 రైతులకు. 490.87 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, 35 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు పూర్తిచేసుకుని మూసివేయడం జరిగిందన్నారు.ధాన్యం రవాణాకు అదనంగా ట్రాక్టర్లు, లారీలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి కేంద్రంలో అవసరమైన వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు ఆలస్యం కాకుండా, ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. లక్ష్యాల వారీగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

# బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు

**ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలి**

**ITDA అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రం నాగోరావు - పుత్తడి బొమ్మకు పుస్తెలు కాదు, పుస్తకాలు కావాలి**

**బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి - జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జూ ప్రేమలత**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మే29(మీడియా టుడే)**

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో బాల్య వివాహం బతుకు ఆగం నినాదంతో బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం ITDA ఏటూరునాగారం సమావేశ మందిరంలో వివాహాల నిర్వాహకులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో తా తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులతో పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సుకు ITDA అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల అభివృద్ధికి గొడ్డలిపెట్టు అని, బాల్య వివాహాలను అరికడితేనే బాల బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, ఏజెన్సీ ఏరియాలో 100 శాతం బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కట్టుబడి ఉండాలని, తద్వారా అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ITDA అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీ కుమ్రశీ నాగో రావు గారు అన్నారు.బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు మొదలగువారికి ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్య, కుటుంబ పరమైన దుష్ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలు ఒక్క వర్గానికే పరిమితం కావని, అన్ని వర్గాల్లోనూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో వయస్సు నిర్ధారణ అత్యంత కీలకమని, వివాహాల నిర్వహణకు ముందు వయస్సు నిర్ధారణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.అంతకుముందు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం--2006 పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు నిర్వహించినా, సహకరించినా, ప్రోత్సహించినా సదరు భాధ్యులకు 2 సం.లో వరకు జైలు శిక్ష, 1 లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. వరుడిపై నేరం ఆధారంగా ITDA కేసు కూడా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. చివరగా బాల్య వివాహ నిరోధక అధికారుల బాధ్యతలు, చట్టపరమైన నిబంధనలు తదితర అంశాలను వివరించారు.చివరగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్ది, బాలలకు స్నేహపూర్వకంగా మార్చుటకు అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నవారికి బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వాల్ పోస్టర్లు, కర పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటాపురం జణూా ఖ. ముత్తమ్మ, ఆరు మండలాల నుండి బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీలు గా ఎంపిక చేసిన గ్రామపంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులు,ITDA కన్వీనర్లు అయినా అంగన్వాడీ టీచర్లు, ×జణూా సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది కృష్ణవేణి, హరికృష్ణ, సంజీవ, సుమన్, జ్యోతి, రాజు, నరేష్, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, ఆరు మండలాల నుండి వచ్చిన పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, ఫ్లెక్సీ లు ముద్రించేవారు, క్యాటరింగ్ మరియు బ్యాండ్ మేళం నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రైతులకు న్యాయం

**పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్‌గౌడ్**

**బ్రాహ్మణపల్లి, ఏపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం**



**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా మే 29)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి, ఏపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి, డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ సూచనల మేరకు కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, సేకరణలో క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని చర్యలు తీసుకుంటు న్నారని, గన్నీ సంచులను, వాహనాలను, సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ రైతులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడడాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రతిపక్షాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే మురళీనాయక్ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతుపక్షాన నిలిచే పార్టీ అని, రైతులకు కాంగ్రెస్‌తోనే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బత్తుల రామన్న, మేరుగు మధు, భూపతి శ్రీనివాస్, కారింగుల శ్రీను, యాకాచారి, ఈరబోయిన వెంకన్న, వీరన్న, ఈశ్వర్, మణిపటేల్, దారావత్ బాలు, రవి, రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొడకంటి క్రాంతి, వీరన్న, చందు, దేవేందర్, దొణికెల రామచంద్రు, దొణికెల శ్రీనివాస్ అధిక సంఖ్యలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే

శనివారం,మే 30, 2026

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న అందరికి ముత్యాల తలంబ్రాలు

**భద్రాచలం అందించిన 100కిలోల తలంబ్రాలు భక్తులందరికి**

**మహిమాన్వితమైనవి భద్రాచల ముత్యాల తలంబ్రాలు**

**రామకోటి రామరాజు**



**గజ్వేల్ మే 29(మీడియా టు డే )**
రామకోటి రామరాజు గత 30సంవత్సరాలనుండి చేస్తున్న నిర్వీరామ రామభక్తికి మెచ్చి భద్రాచల దేవస్థానం 100కిలోల ముత్యాల తలంబ్రాలు అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని భక్తితో గోటి తలంబ్రాలు అందించారని వారందరికీ తిరికి ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నామన్నారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యాన తలంబ్రాలు మహిమాన్వితమైనవని అన్నారు. తలంబ్రాలు అందని వారు ఎవరైన ఉంటే రామకోటి కార్యాలయంలో తీసుకోవాలన్నారు. సంవత్సరాల పాటు సుగంధ పరిమళాలు వెదజల్లేవే భద్రాచల ముత్యాల తలంబ్రాలు అన్నారు.ఆ తలంబ్రాలు పొందడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా రామ నామాన్ని లిఖించి తరించాలన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




**మణుగూరు,మే29( మీడియా టుడే):**
వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మణుగూరు పట్టణంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బాటసారులకు, ప్రయాణికులకు సుమారు 500 మందికి పైగా ఉచితంగా మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ శ్యామ్, వైస్ ప్రెసిడెంట్ కొల్లూరి గౌరీ శంకర్, ట్రెజరర్ సుగ్గల సూర్యం, ముఖ్యులు బండారు నర్సింహారావు, మోహన్ రావు, వనమా లక్ష్మీనారాయణ గుప్తా పాల్గొన్నారు.

## మంథని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కుమార్



**మంథని, మే 29 (మీడియా టుడే)**
మంథని అడిషనల్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఆర్ద కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.అంతర్గాం మండలం రాయదండి గ్రామానికి చెందిన కుమార్ పరకాల అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఏపీపీగా పని చేస్తూన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా పరకాల నుంచి మంథని కోర్ట్ కు బదిలీ అయ్యారు. కుమార్ కి కోర్టు సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## విరాళాల డిపాజిట్

**రాయికల్-మీడియా టుడే-మే 29:**



రాయికల్ మండలం ఇటిక్యాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి ఏటా జరిగే జాతర ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి చెన్నమనేని విష్ణువర్ధన్ రావు, వంశవర్ధన్ రావుల ఆధ్వర్యంలో దాతలు ఇచ్చిన విరాళాలు 8లక్షల రూపాయలను శుక్రవారం కేడీసీసీ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, నాయకులు సామల్ల వేణు, ఆదిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, రామకృష్ణ పంతులు, దాతలు నాయిని రమేష్ గౌడ్, సంద రాధా తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**



పాపన్నపేట మండలంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ
మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా 104 మంది లబ్ధిదారులకు రూ. 1.04 కోట్లు అందజేతపాపన్నపేట మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద మొత్తం 104 చెక్కులను మెదక్ శాసనసభ్యులు గౌరవ డా. మైనంపల్లి రోహిత్ గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ. 1,04,12,064/- ఒకక కోటి నాలుగు లక్షల పన్నెండు వేల అరవై నాలుగు రూపాయలురి విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించి, వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపే లక్ష్యంతో ఈ పథకాలు ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధి చేకూరేలా చూస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో యథేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు

**- పెద్ద కాలువలను సైతం కబ్జా చేసి నిర్మాణాలు. పార్కింగ్ లేక రోడ్లపై నిలుస్తున్న వాహనాలు.**

**- చిన్న వర్షానికే జలమయమవుతున్న జాతీయ రహదారి. -జిల్లా అధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

**అక్రమ కట్టడాల కూల్చివేతకు డిమాండ్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే29(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపం చాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పంచా యతీ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ, వాటిని పట్టించు కోకుండా కొందరు నిర్మాణదారులు యథేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలను కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిని చూస్తుంటే అక్రమ నిర్మాణాలకు రాజకీయ అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గిరిజన చట్టాలు అమలులో ఉన్న ప్రాంతంలో గిరిజనేతరులు నేషనల్ హైవేకు ఆనుకుని పార్కింగ్ సౌకర్యాలు లేకుండానే వాణిజ్య భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణ సామగ్రిని రోడ్లపైనే నిల్వ చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది.అంతేకాకుండా, వర్షపు నీటి పారుదలకు కీలకమైన కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కాలువల బఫర్ జోన్లలో కూడా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా చిన్నపాటి వర్షానికే నేషనల్ హైవేతో పాటు పరిసర ప్రాంతాలు జలమయం అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. చింతలచెరువు ఆధునీకరణ కోసం ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నప్పటికీ, మరోవైపు చెరువు పరివాహక ప్రాంతాలు, కాలువలపై ఆక్రమణలు కొనసాగడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. వర్షపు నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడంతో భవిష్యత్తులో మరింత తీవ్ర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.అధికారులకు అన్ని విషయాలు తెలిసినా చర్యలు కనిపించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు స్వయంగా విద్యానగర్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్రమ నిర్మాణాలు, కాలువల ఆక్రమణలు, బఫర్ జోన్ ఉల్లంఘనలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వర్షాకాలం ప్రారంభం కాకముందే అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి, కాలువలను పునరుద్ధరించాలని, గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# తమ హక్కుల సాధన కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి**




**మీడియా టుడే గరిడేపల్లి మే 29:**
పాలకులు ఎందరు మారిన వ్యవసాయ కార్మికుల జీవితాలలో మార్పు రావడంలేదని, తమ హక్కుల సాధనకై వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని మేదరమెట్ల సీతారామయ్య భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల ఆహ్వాన సంఘం సన్న హక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న వ్యవసాయ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు రావడం లేదన్నారు. దేశానికి సంపద సృష్టిస్తూ ప్రజల ఆకలి తీరుస్తున్న వ్యవసాయ కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల వేతనాలు పెరగటం లేదన్నారు. అభివృద్ధి పేరుతో గ్రామీణ ప్రాంతాలలో యాంత్రికరణ వచ్చిన తర్వాత ఉపాధి కూలీలకు పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయంపై ఆధారపడ్డ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగంలో పని లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అన్నారు. వలసల నివారణ కోసం యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ జి పేరుతో తీసుకొచ్చిన నూతన ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉందన్నారు. ఉపాధి కూలీలను ఉపాధి పనులకు దూరం చేసేందుకు ప్రభుత్వం రెండు పూటలా ఫోటో విధానాన్ని తీసుకువచ్చిందని దీని మూలంగా ఫోటోలు పడక చాలామంది పని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేవైసీ పేరుతో అనేక జాబ్ కార్డులను తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి 12000 ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని నేటికీ హామీని అమలు చేయలేదన్నారు. మహిళలకు 2500, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వంటి హామీ నేటికీ అమలు లేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ?7500 పింఛన్ ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాలలో ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వానికి పేద వ్యవసాయ కార్మికుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే ప్రతి భూమి లేని కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వవచ్చన్నారు. వ్యవసాయ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు. జూన్10,11 తేదీలలో గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా మూడో మహాసభల ఆహ్వానసంఘం గౌరవ అధ్యక్షులుగా జూలకంటి రంగారెడ్డి, అధ్యక్షులుగా రావిరాల సుందరయ్య (రిటైర్డ్ ఎస్సై ) ఉపాధ్యక్షులుగా ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు, ప్రధాన కార్యదర్శిగా మట్టిపల్లి సైదులు, సహాయ కార్యదర్శిగా పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం, సిరికొండ శ్రీను, పోసనబోయిన హుస్సేన్, పటాన్ మహబూబ్ అలీ, సహాయ కార్యదర్శిగా షేక్ యాకూబ్, కొదమగుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్, పాండు నాయక్, వట్టపు సైదులు, బాలు నాయక్ కోశాధికారిగా దోసపాటి భిక్షం ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, సిఐటియు జిల్లా నాయకులుషేక్ యాకూబ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను, పోసనబోయిన హుస్సేన్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు తుమ్మల సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పటాన్ మహబూబ్ అలీ, దోసపాటి బిక్షం,మాజీ ఎంపీటీసీ జుట్టుకొండ కలమ్మ, మండల కమిటీ సభ్యులు బి. శ్రీనివాస్, రాయరాల శ్రీనివాస్, మండల సైదులు, జి. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు

**- రాష్టంలో 95 శాతం దాన్యం కొనుగోలు చేశాం - చివరి గింజ వరకు రైతుల ధాన్యం కొనుగోలు చేస్తాం**

**- అసత్య ఆరోపణలు బీజేపీ, బీఆర్ఎస్ మానుకోవాలి - మంథని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని మే 29 (మీడియా టుడే):**
రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు చేసే ప్రచారాన్ని, తప్పుడు వాగ్దానాలను నమ్మవద్దని రాష్ట్రంలో రైతుల వద్ద నుంచి 95 శాతం దాన్యం కొనుగోలు చేశామని చివరి గింజ వరకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని లో వ్యవసాయ మార్కెట్ యార్డును మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలని, రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని 95% ప్రభుత్వం కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న లోపాలను చూపుతూ బిజెపి, బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారన్నారు. రైతులను తప్పుదారి పట్టించేందుకు బిజెపి నాయకులు రాష్ట్రంలో పర్యటిస్తూ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ లో భారీ మొత్తంలో పంట చేతికి రావడం వల్ల ఆలస్యం అవుతుందన్నారు. ఆందోళన చెందవద్దని అధైర్య పడవద్దుఅని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ గోదాములు సరిపోకపోతే ప్రైవేటు గోదాములను ఉపయోగించు కోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపో వద్దన్నారు. అక్కడ అక్కడ మిగిలి ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు భరోసా కల్పించారు. మంత్రి వెంట ఆర్డీవో సురేష్, ఏడిఏ అంజనీ మిశ్రా, ఏఓ డాక్టర్ నవ్య, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, నాయకులు నాగినేని జగన్మోహన్ రావు, కాచే శశిభూషణ్, బండ కిషోర్ రెడ్డి, ఆరెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపిక

**నడిగూడెం, మే 29, (మీడియా టుడే)–:**



గంటసేపు కీబోర్డు ఆపకుండా వాయిస్తూ ప్రతిభను చాటుకున్న మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఇరువురు విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. కొత్తపల్లి సురేష్, మహేశ్వరి దంపతుల కుమారులు సహాస్ ప్రిన్స్, సుమ సహాస్ ప్రిన్స్ ఎంపికయ్యారు. సహాస్ ఆరవ తరగతి, సుమ నాలుగో తరగతి చదువుతున్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో విక్టరీ ఆడిటోరియంలో గిన్నిస్ అచీవర్స్ మీట్ జరిగింది. ఈ మీట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 22 దేశాల నుండి 2000 మంది కీబోర్డు వాయిద్యాలు గంటపాటు కీబోర్డు ఆపకుండా వాయించారు. ఇందులో 777 మంది విద్యార్థులు ప్రతిభను చూపి వరల్డ్ గిన్నిస్ రికార్డుకు ఎంపికయ్యారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఇరువురు విద్యార్థులు కూడా ఎంపిక కావడంతో స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. బాల్యం నుండే మంచి ప్రతిభావంతులుగా తయారు చేయాలనే కోరికతో తమ పిల్లలకు మొదటి నుంచి ప్రాక్టీసు చేయించగా గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారని పిల్లల తల్లిదండ్రులు అన్నారు. ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇందిరానగర్‌లో సిమెంట్ రోడ్డు పనుల పరిశీలన

**- పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు**

**ప్రారంభం కావడంతో స్థానికుల హర్షం**



**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):** ఇందిరానగర్ రోడ్ నంబర్–1లో చేపట్టిన నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ స్థానిక బస్తీవాసులతో కలిసి పరిశీలించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరానగర్ చిన్న బ్రిడ్జి నుంచి ఎడమ వైపు మొదటి లైన్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతోందని సాయిజెన్ తెలిపారు. అలాగే నోబుల్ స్కూల్, ఇంద్ర స్కూల్ సమీప ప్రాంతాల్లో కూడా కొత్త సిమెంట్ రోడ్లు మంజూరైనట్లు వెల్లడించారు.ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, ఆశు, అమీర్, దేవులపల్లి యాదగిరి, ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ మీ అవినీతిపై చర్చకు సిద్ధమా...!



**జగిత్యాల మీడియా టుడే– మే 29**

జగిత్యాల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో బిజెపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మీ హయాంలో జగిత్యాల జరిగిన అవినీతిపై మీరు చర్చకు సిద్ధమా.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎంత అవినీతి జరిగిందో.మొదట వచ్చిన కాంట్రాక్టర్లు మీ కమీషన్లకు భయపడి వదిలేసి వెళితే మీ వియ్యంకుడు తో చేయించారు..సమీకృత మార్కెట్ పేరుతో రైతుల పొట్ట కొట్టింది మీరు కాదా..?నర్సింగాపూర్ లో మొరం అక్రమ రవాణా చేస్తుంది మీ అనుచరులు. .మున్సిపల్ లో జరిగిన అవినీతి పై మీరు మాట్లాడుతున్నారు..15 మంది కమిషనర్లు మారడానికి కారణం ఎవరు..?మున్సిపల్ అవినీతిలో ఎమ్మెల్యే హస్తముంది కాబట్టి విచారణ ఎక్కడికక్కడే ఆగిపోయింది..మీ స్వార్థ ప్రయోజనాల కోసం కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది మీరు కాదా..?ప్రభుత్వం రెండు నెలలు గా రైతుల నుండి వరి కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు ఎందుకు తీసుకోలేదు..మక్కల కొనుగోలు కేంద్రాల వద్ద చినిగిన సంచులు రైతులకు ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు..ఒక బీసీ బిడ్డ ఎదుగుతుంటే ఎమ్మెల్యే ఓర్వలేక పోతున్నారుఎంపీ అరవింద్ అభివృద్ధి కోసం ముందుంటారు.. పసుపు బోర్డు, కేంద్రీయ విద్యాలయం తీసుకువచ్చారు.. నరేంద్ర మోడీ నాయకత్వంలో శ్రావణి పనిచేస్తున్నారు ..ఆమె ఎదుగుదలను ఓర్వలేక అవాకులు చివాకులు పేల్చుతూ రౌడీ షీటర్ల చేత విమర్శలు చేయిస్తున్నారు..మహిళ నాయకురాలు పై మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలి..అవినీతి విషయంపై చర్చించాల్సి వస్తే మొట్టమొదట ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గురించి చర్చించాలి. దానిని మీ ఇంటి మార్కెట్ చేశారు..డబుల్ బెడ్ రూంలో పగుళ్లు వస్తున్నాయి..రోళ్ల వాగు ప్రాజెక్టు ద్వారా సారంగాపూర్ బీర్పూర్ మండలాలతో పాటు, ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి మండల రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుంది..అందులో వందల కోట్ల అవినీతి జరిగింది..కెసిఆర్ శిక్షణలో పొందిన ఎమ్మెల్యే ఆయన నేర్పిన విద్యలని ఇక్కడ ప్రయోగిస్తున్నాడు. కానీ బిజెపి నాయకులు నరేంద్ర మోడీ శిక్షణలో నిజాయితీగా ఉన్నారు..పేద డుగు బలహీన వర్గాల కోసం పాటుపడతారు..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మహిళ అని కూడా చూడకుండా బోగ శ్రావణి పై విమర్శలు చేపిస్తే ఊరుకునేది లేదు...స్థానిక ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి నీ రౌడీ షీటర్ల చేత అవినీతిపై చర్చకు సిద్ధమా అంటూ బెదిరింపులకు గురిచేయాలని చూస్తున్నారు...

# శాతవాహన టి జిపి ఇ సెట్ 2026 ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

## శారీరక సామర్థ్య పరీక్షలు




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 29 :** తెలంగాణలోని విశ్వవిద్యాలయాలు మరియు అనుబంధ కళాశాలలు అందించే 2 సంవత్సరాల బి.పి.ఇడి. మరియు డి.పి.ఇడి. కోర్సులలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశం కోసం, హైదరాబాద్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో తెలంగాణ శారీరక విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష –2026 (టిజి పిఇసిఇటి–2026) నిర్వహించబడుతుంది. ఈ పరీక్షను తెలంగాణలోని కరీంనగర్‌లో ఉన్న శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. ఈ పరీక్ష 2026 మే 31 నుండి 2026 జూన్ 3 వరకు శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉదయం 6.30 గంటల నుండి ప్రారంభమవుతుంది. శారీరక సామర్థ్య మరియు నైపుణ్య పరీక్షలు శాతవాహన విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో నిర్వహించబడతాయని చైర్మన్, టిజిపిఈసెట్, కులపతి ఆచార్య ఉమేష్ కుమార్ తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ ఈ కింది శారీరక దృఢత్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

**శారీరక సామర్థ్య పరీక్షలు:**

పురుషుల విభాగం: 100 మీ, 800 మీ, షాట్ పుట్, లాంగ్ జంప్/హై జంప్ మహిళల విభాగం: 100 మీ, 400 మీ, షాట్ పుట్, లాంగ్ జంప్/హై జంప్ నైపుణ్య పరీక్షలు (పురుషులు మరియు మహిళలు): బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, హాకీ, కబడ్డీ, ఖో ఖో, లాన్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీ బాల్+ၢజుజజు 2026 కోసం నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య = 3305బి.పి.ఇడి.కి నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య = 2342డి.పి.ఇడి. కోసం నమోదు చేసుకున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య = 9631986లో దరఖాస్తు చేసుకున్న పురుష అభ్యర్థుల మొత్తం సంఖ్యదరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థుల మొత్తం సంఖ్య = 1312అందుబాటులో ఉన్న మొత్తం బి.పి.ఎడ్. సీట్ల సంఖ్య (15 కళాశాలల్లో) = 1560మొత్తం డి.పి.ఎడ్. సీట్ల సంఖ్య (3 కళాశాలల్లో) = 3001) యూనివర్సిటీ కళాశాలల్లో (ఖఖలో) అందుబాటులో ఉన్న మొత్తం దీ్రా.జు౹. సీట్ల సంఖ్య = 2002) హైదరాబాద్‌లోని ప్రభుత్వ శారీరక విద్యా కళాశాలలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్ల సంఖ్యబి.పి.ఇడి. సీట్లు = 60డి.పి.ఇడి. సీట్లు = 2003) ప్రైవేట్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న మొత్తం కన్వీనర్ సీట్ల సంఖ్య బి.పి.ఇడి. సీట్లు = 910 డి.పి.ఇడి. సీట్లు = 704) ప్రైవేట్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న మొత్తం మేనేజ్‌మెంట్ సీట్ల సంఖ్య దీ్రా.జు౹. సీట్లు = 390 ఞ్రా.జు౹. సీట్లు = 30అర్హతగల పరీక్షకులు మరియు అధికారులు పరీక్షలను నిర్వహిస్తున్నారు.మొదటి రోజు :(31/05/2026) మొత్తం పురుష అభ్యర్థుల సంఖ్య 993 రెండవ రోజు: (01/06/2026) మొత్తం పురుష అభ్యర్థుల సంఖ్య 993మూడవ రోజు (02/06/2026) మొత్తం మహిళా అభ్యర్థుల సంఖ్య 656నాలుగవ రోజు (03/06/2026) మొత్తం మహిళా అభ్యర్థుల సంఖ్య 656హైదరాబాద్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్తారెడ్డి మరియు శాతవాహన విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ 31–05–2026న ఉదయం 06.30 గంటలకు జరిగే ప్రారంభోత్సవానికి అతిథులుగా హాజరవుతారు.తాత్కాలిక ఫలితాలు 06–06–2026న ప్రకటించబడతాయి

# అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వాసుదేవా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన అధికారులకు ఘన సన్మానం

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 29 :** కరీంనగర్ స్థానిక వాసుదేవా హాస్పిటల్ మరియు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో, ప్రజాసేవలో విశిష్ట సేవలందిస్తూ ఇటీవల పదోన్నతులు పొందిన అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా పెద్దపెల్లి ఆర్డీఓగా పదోన్నతి పొందిన శ్రీమతి రాజేశ్వరి ని , సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన వీర తిరుపతి ని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం కరీంనగర్ భగత్‌నగర్‌లోని ఆర్డీఓ స్వగృహంలో జరిగింది.డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులను గుర్తించి సన్మానించడం అలయన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. అలాగే స్వదేశీ సేవా



సంస్థ అయిన అలయన్స్ క్లబ్‌లో చేరాలని ఆహ్వానించగా, వారు సంతోషంగా అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంజర్ల మహేష్ (జిల్లా గవర్నర్), పుల్లల శ్యామ్, సుద్దపెల్లి ప్రసాద్ (ఎణ+--1), సాగర్ రెడ్డి (ఎణ+--2), పందుగ నాగరాజు (ణజూ), సుధాకర్, ఆనంద్ శర్మ (జ), ఇంజనీర్ కొల అన్నారెడ్డి, ఇంజనీర్ ఈద కుమారస్వామి, నాగేశ్వర్, వెంకటేశ్వర్లు మరియు పలువురు పీడీజీలు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ఊరట

## 26వ డివిజన్‌లో ప్రత్యేక అథెంటికేషన్ శిబిరం



**వరంగల్ జిల్లా బ్యూరో మే 29,మీడియా టుడే.** నర్సంపేట పట్టణంలో ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బం దులు పడకుండా ప్రభుత్వం చేపట్టిన ఫేస్ రికగ్నిషన్, ఆధార్ అథెంటికేషన్ ప్రక్రియను స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 26వ డివిజన్‌లో విజయవంతంగా నిర్వహించారు. శివనగర్‌లోని జి.ఆర్. గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరానికి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై అథెంటికేషన్ పూర్తి చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఫోటోలను నమోదు చేసి, ఆధార్ వివరాలతో అనుసంధానం చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ శిబిరంలో అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్ కార్డులతో హాజరై బయోమెట్రిక్, ఫేస్ రికగ్నిషన్ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆసరా పెన్షన్ సకాలంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ కావాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు.అథెంటికేషన్ పూర్తి చేయని వారి పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉన్నందున, పట్టణంలోని ఆసరా పెన్షన్ లబ్ధిదారులందరూ జూన్ 15వ తేదీ లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, డివిజన్ ముఖ్య నాయకులు వేల్పుల కన్నయ్య, నాడెం రామకృష్ణ, గుండబోయిన శివకోటి, దోనాల రవి, ఇరగదిన్ల పెంచలయ్య, మార్త శంకర్, మండల సత్యనారాయణ, మండల సంతోష్, సంఘ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే లక్ష్యం.. ఏఐటియుసి

**- స్ట్రక్చర్ సమావేశంలో పలు కీలక**

**డిమాండ్లు ప్రస్తావించిన బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్.**

**మణుగూరు,మే29( మీడియా టుడే):** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గుర్తింపు కార్మిక సంఘంతో మణుగూరు ఏరియా యాజమాన్యం నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యానికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు.స్థానిక సింగరేణి చెక్‌పోస్ట్ వద్ద రహదారి ప్రమాదకరంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. వేసవి తీవ్రత నేపథ్యంలో కార్మికులకు పనివేళల్లో తగిన విశ్రాంతి కల్పించడంతో పాటు కేసీహెచ్‌పీలో డస్ట్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, అదనంగా రా వాటర్ సరఫరా పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, ఓబీ కంపెనీల్లో 80 శాతం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.అదేవిధంగా సింగరేణి కార్మికుల పిల్లలు, భూ నిర్వాసితులకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు




నిర్వహించాలని, ఏరియా ఆసుపత్రిలో శాశ్వత గైనకాలజిస్ట్‌ను నియమిం చాలని, రిఫరల్ ఆసుపత్రుల్లో సూచించిన మందులను ఏరియా ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలని కోరారు. సూపర్ బజార్ ద్వారా గ్యాస్ డోర్ డెలివరీ సక్రమంగా జరగక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సేవలను పునరుద్ధరించాలని యాజమాన్యాన్ని కోరారు.ఈ సమస్యలపై ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సానుకూలంగా స్పందించినట్లు వై. రాంగోపాల్ తెలిపారు. కేసీహెచ్‌పీ ఎంట్రన్స్ రోడ్డు మరమ్మతులు, డస్ట్ సస్పెన్షన్ సిస్టమ్ పూర్తి, అదనపు వాటర్ లైన్ ఏర్పాటు వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఏజీఎం (పర్సనల్)రమేష్, ఎస్ఓటు జీఎం శ్రీనివాసాచారి, ఇతర ఏరియా ఉన్నతాధికారులు, ఏఐటీయూసీ జీఎం కమిటీ సభ్యులు, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం,మే 30, 2026

## తహసిల్దార్ కార్యాలయంలో ఫైర్ పై అవగాహన

### ఫైర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### తహసిల్దార్ సంతోష్ కిరణ్



**కోదాడ, మే 29 (మీడియా టుడే)-:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజులలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అగ్నిమాపక అధికారి కందుల డాక్టర్ బాబు ఆధ్వర్యంలో ఫైర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సంతోష్ కిరణ్ పాల్గొని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు డీసీపీ, సిఓటును ఎలా ఉపయోగించాలో మాక్ ఢిల్లీ ద్వారా చూయించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ మనం విధులు నిర్వహిస్తున్న కార్యాలయాలలో, మనం నివసిస్తున్న ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ ప్రమాదాలను నివారించడానికి పాటించవలసిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీరు ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరుగుతున్న దాన్ని చూసినట్లయితే తక్షణమే 101 కి కాల్ చేసి ఆ అగ్ని ప్రమాదాన్ని నివారించడానికి సహకరించాలని అన్నారు. ఈ వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా రైతులు పంట పొలాలలో గడ్డిని తగలబెట్టడం వలన రోడ్ల వెంబడి చెట్లు అలాగే గడ్డివాములు కొన్ని ప్రాంతాలలో ఇల్లు అగ్ని ప్రమాదానికి గురి అవుతున్నాయి కావున రైతులు పొలాలలో గడ్డిని తగలబెట్టకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రఫీ, నాగార్జున, మోహన్, జగన్, నాయకులు భాషాబోయిన భాస్కర్, ఫైర్ సిబ్బంది జి శ్రీనివాసరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లిలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు



**జేడీ మల్లంపల్లి, మే 29:(మీడియా టుడే**

మల్లంపల్లి మండల కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలను ప్రతిరోజు మానిటరింగ్ చేస్తూ, వారి సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తూ గ్రామ సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు గారు వారితో కలిసి పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రజా ప్రభుత్వంలో కూలీలకు గరిష్టంగా రూ. 300 నుండి రూ. 307 వరకు కూలి రేటు పడే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లను, పైఅధికారులను అప్రమత్తం చేస్తూ కూలీలకు న్యాయం చేస్తున్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే విధంగా, వారి కోరిక మేరకు వ్యవసాయానికి సంబంధించిన కుంటల పూడికతీత పనులను కల్పించి ప్రారంభించారు. ప్రతిరోజు వారికి మౌలిక వసతులు కల్పిస్తున్న సర్పంచ్, ఈరోజు ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం సుమారు 500 మందికి స్వయంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున కూలీల ఆరోగ్య భద్రత కోసం ఉదయమే త్వరగా వచ్చి, 10 గంటల లోపు పని ముగించుకొని వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఉ మెడికల్ సెల్ వింగ్ చైర్మన్ డాక్టర్ రవిబాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ కాగితోజు దేవేంద్ర చారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చిట్టి రెడ్డి రామ్ రెడ్డి, మర్జ రాజేశ్వరరావు, ల్యాద లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కొగిల శ్రీను, వార్డ్ మెంబర్ కొంగరి నరేందర్, దయ్యాల కవిత, చిన్నబోయిన కవిత, జింక వేణు, తాళ్లపల్లి సాంబయ్య మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**




మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము తెలిపారు. నగరంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, నేత్ర, చర్మవ్యాధులు, ఈఎన్‌టీ, స్త్రీరోగాలు, శిశు వైద్యం, యూరాలజీ, న్యూరో, సైకియాట్రీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించనున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ వంటి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు పొందేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో ఐకెపి విఓఏల నిరవ ధిక సమ్మె

### సమ్మెలో పాల్గొన్న తెలంగాణ ఐకెపి వివోఏల జాయింట్ (ఎస్ ఇ ఆర్ పి) బి కురుమయ్య




**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి మే 29**

చిన్నంబావి మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. మండల అధ్యక్షుడు శాంతయ్య మాట్లాడుతూ వీఓఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగానిర్ణయించాలని, సెర్ప్ ద్వారా ఐడీ కార్డులు జారీ చేయాలని, ఉద్యోగ భద్రతకు సంబంధించిన జీవోలు విడుదల చేసి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, రూ.20 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందించాలని, ట్యాబ్‌లు మరియు నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని, 58 జీవోను సవరించాలని, పని భారం తగ్గించి జాబ్ చార్ట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎండలను సైతం లెక్కచేయకుండా వీఓఏలు చేస్తున్న పోరాటం అభినందనీయమని పేర్కొన్న నాయకులు, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నర్సింహా, కోశాధికారి కృష్ణవేణి, సహాయ కార్యదర్శి కురుమయ్య ఎస్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి

### ఎస్పీ రోహిత్ రాజు - గంజాయి హాట్‌స్పాట్లపై ప్రత్యేక నిఘా.

### సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అధికారులకు ఎస్పీ కీలక ఆదేశాలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే29(మీడియా టుడే):**

జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని సూచించారు. గంజాయి హాట్‌స్పాట్లను గుర్తించి రవాణాదారులతో పాటు వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అవసరమైతే గంజాయి రాపిడ్ టెస్ట్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పించాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. డయల్-100కు వచ్చిన ప్రతి కాల్‌పై వేగంగా స్పందించాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పెంచాలని, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎస్పీ స్పష్టం చేశారు.

## హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజు

**- పోలీస్ వాహనాల మరమ్మతులకు ఆధునిక సదుపాయం**

**- పనులను వేగవంతం చేయనున్న హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,మే29(మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్క్‌షాప్‌లో ఏర్పాటు చేసిన టూ పోస్ట్ హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. పోలీస్ వాహనాల మరమ్మతులను వేగవంతంగా, సులభతరంగా నిర్వహించేందుకు ఈ ఆధునిక పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ వాహనాలు నిరంతరం విధుల్లో వినియోగించబడుతుండటంతో తరచూ మరమ్మతులు అవసరమవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వాహనాల ఇంజిన్, గేర్‌బాక్స్ వంటి క్రింది భాగాల్లో మరమ్మతులు నిర్వహించడానికి బయటి మెకానికల్ వర్క్‌షాప్‌లపై ఆధారపడాల్సి వచ్చేదని చెప్పారు. ఇప్పుడు హైడ్రాలిక్ వెహికల్ లిఫ్టర్ ద్వారా వాహనాలను సులభంగా పైకి ఎత్తి మరమ్మతులు నిర్వహించవచ్చని వివరించారు. ఈ పరికరం ద్వారా మరమ్మతుల పనులు వేగంగా పూర్తికావడంతో పాటు నిర్వహణ ఖర్చులు కూడా తగ్గుతాయని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ వాహనాల పనితీరు మెరుగుపడటంతో పాటు అత్యవసర సేవలలో అంతరాయం లేకుండా విధులు నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా

### ఎన్నెస్పి ఆక్రమణలను తొలగించకుంటే ఆందోళన - గ్రీన్ బెల్ట్ ఏర్పాటు ఏమైంది...?

### -సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ - ఆక్రమణలను పరిశీలించిన సిపిఐ బృందం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో -సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్‌బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు -న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్దాక్షణ్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ -నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. -ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్లను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్బలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ -ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్బలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి.. రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ నాయకులు ఉపేందర్, -నర్సింహారావు, సైదులు, మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడొద్దు

### - తహసీల్దారు అనిల్ బాబు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే మే 29:**

రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయం లో ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో కలిసి ధాన్య0 కొనుగోలు పై సమీక్ష నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిస్కరిస్తున్నట్లు వివరించారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర నాయక్, ఏపీఎం నర్సయ్య, పాల్గొన్నారు.



# పంట అవశేషాలు కాల్చొద్దు

**-భూ కాలుష్యం వాయు కాలుష్యం పెరిగేలా కొందరు రైతులు తీరు**

**-రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన పీఏసీఎస్ ఛైర్మన్ మందడపు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

పంట అవశేషాలు తగుల బెట్టడం వల్ల భూ కాలుష్యం వాయు కాలుష్యంతో పర్యావరణానికి ఎంతో నష్టమని వ్యవసాయ శాఖ ఏ డీ. ఏ కొంగర వెంకటేశ్వర రావు పీఏసీఎస్ ఛైర్మన్ మందడపు సుధాకర్ పేర్కొన్నారు.రఘునాథ పాలెం మండలం మంచుకొండ సొసైటీ పరిధిలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేసిన మందడపు సుధాకర్ మాట్లాడుతూ కొందరు రైతులు అవగాహన లేకుండా పంట అవశేషాలు తగుల బెట్టడం వల్ల భూమి నిస్సారంగా మారడంతో పాటు వాయు కాలుష్యం పెరగడం పక్క పొలాలకు ఉద్యాన తోటలకు మంటలు అంటుకుని తోటి రైతులకు నష్టం చేస్తున్నారని అలా చేయకుండా భూమిలోనే దున్ని కార్బన్ శాతం పెరిగేలా చేస్తే రైతులకు ఉపయోగంతో పాటు పర్యావరణానికి మంచిదని తెలిపారు.రైతులు జీలుగ విత్తనాలు చల్లి భూమిలో కార్బన్ శాతం పెరిగేలా చేయాలని పశువుల పెంట చెరువు మట్టి తోలి పొలాలు మంచి పంటలు పండేలా మార్చాలన్నారు.విచ్చల విడిగా రసాయనాలు ఎరువులు వినియోగం వద్దని సేంద్రీయ విధానంలో సాగు చేయాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో కర్నాటి ఉమా మహేశ్వర రెడ్డి సర్పంచ్ శంకర్సీఈవో శ్రీనివాస రావు రైతులు పాల్గొన్నారు.

## జోగుగూడెం లో నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీని అభినందించిన ఎం ల్ ఏ కోరం కనకయ్య

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



కామేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు నియామకం తర్వాత మొదటిసారిగా మండలంలో ఏర్పాటైన జోగుగూడెం గ్రామ కాంగ్రెస్ కమిటీని శుక్రవారం నాడుఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి, ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ , సరిరాం నాయక్ ల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గ్రామంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న గ్రామ సంఘ భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఇస్లావత్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అజ్మీర భీముడు జరపల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ధరావత్ సుక్య, జనరల్ సెక్రెటరీ జరపల బన్సీలాల్, కార్యదర్శిగా దారావత్ బద్య మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ పథకాలను వర్గాలకతీతంగా ప్రతి ఒక్కరికి అందేటట్లుగా కృషి చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని పటిష్ట స్థితికి తీసుకురావాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గ సభ్యులు జరపల కుమార్ బానోత్ రాజకుమార్, జరపల నెహ్రూ మాళోత్ కుమార్, జరపల వినాయకుడు భూక్య విజయ్, అజ్మీర సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న, సిరిపురపు కోటయ్య పుచ్చకాయల అప్పారావు, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, జరపల లక్ష్మణ్ నాయక్, హట్కర్ శంకర్, జరపల ఫుల్ సింగ్ భూక్య లక్ష్మణ్ మరియు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**

ఓటరు జాబితాను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా, పారదర్శకంగా రూపొందించేందుకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై శుక్రవారం హైదరాబాదు నుంచి అదనపు ముఖ్య ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి సంబంధిత ఉన్నతా ధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిచేసి అక్టోబర్ 1న ఫైనల్ ఎలక్ట్రోరల్ ఓటర్ల జాబితాను ముద్రించి, ప్రకటించాల్సి ఉందన్నారు. ఎన్నుమరేషన్ ఫామ్ లను ఓటర్లకు ఇచ్చిన తర్వాత ప్రతి ఇంటినీ సంబంధిత బిఎల్ఓలు మూడుసార్లు సందర్శించి,వారిచ్చే డిక్లరేషన్ కూడా తీసుకోవాల్సి ఉంటుందన్నారు .రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సరిగ్గా పనిచేయని బిఎల్వోల స్థానంలో కొత్త వారి నియామకం చేపట్టాలన్నారు. సంబంధిత మండలాల తహసీల్దారులు తమ పరిధిలోని సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.ఇప్పటివరకు జోగులాంబ గద్వాల జిల్లాలో 78.52 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, గద్వాల మండలం లో చాలా తక్కువ మ్యాపింగ్ జరిగినందున వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, వివిధ మండలాల తహసిల్దారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానంద చటర్జీ 161 జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి**




**కౌడిపల్లి మే 29,( మీడియా టుడే)**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో భారతదేశ తొలి పాత్రికేయులు రామానంద చటర్జీ పేరుతో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్లో రామానంద చటర్జీ 161 వ జయంతిని ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారి, ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. భారతదేశ తొలి జర్నలిస్ట్ అయిన రామనందా చటర్జీ ఫాదర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం అని మనం పిలుచుకోవడం జరుగుతుందని అన్నారు. జర్నలిజానికి ఒక అర్థం రూపు కర్త,కర్మ,క్రియ అన్ని తానే అని అన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్ని స్వాతంత్రం వైపు నడిపించడంలో తన పాత్ర ఎంతగానో పోషించి జర్నలిజానికే శ్రీకారం చుట్టారని అన్నారు. అలాంటి మహనీయుడు చటర్జీ పేరుతో భారతదేశంలోనే తొలిసారిగా కౌడిపల్లి లో ప్రెస్ క్లబ్ ని ఏర్పాటుచేసి జయంతి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు నాగరాజు చారిని అభినందించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు రఘు వీరారెడ్డి మాట్లాడుతూ... రామనందా చటర్జీ ఒక స్వాతంత్ర సమరయోధుడు కాదు, జైలుకు పోనేలేదు, కానీ బ్రిటిష్ వారికి చటర్జీ అంటే వణుకు పుట్టేది, ఎందుకంటే ఆయన రాస్తున్న ఆర్టికల్స్ ప్రజలు ఎప్పటికప్పుడు చూస్తూ, చదువుతుంటే ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తుంటే బ్రిటిష్ వారు సైతం భయపడే వారన్నారు. ఆయన మొదటగా బెంగాలీ ప్రవాసి అనే పత్రికను రచించి దేశానికే గర్వకారణం తెచ్చారన్నారు. బ్రిటిష్ వారి పాలనలో ది మోడర్న్ రివ్యూ అనే ఆంగ్ల దినపత్రికను రచించి బ్రిటిష్ వారికి చెమటలు పట్టించారన్నారు. ఆయన వెస్ట్ బెంగాల్ కి చెందిన వారైనా మన భారతీయుడే అని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఇలాంటి వారు కూడా బెంగాల్ కు చెందిన వారే అన్నారు. వారిలో ఒకరైన చటర్జీ జయంతిని కూడా అధికారికంగా ప్రకటించి వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలకు సెలవు దినం ప్రకటిస్తే బాగుంటుందని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ మాట్లాడుతూ భారత దేశంలో ఎలాంటి టెక్నాలజీ లేని సమయంలో భారత దేశ స్వాతంత్రం కన్నా ముందు బ్రిటిష్ వారు పరిపాలన సాగిస్తున్న సమయంలో బ్రిటిష్ పాలనను ఎదిరించి బ్రిటిష్ వారికి దీటుగా భారత స్వాతంత్రం కోసం పోరాడుతున్న సమరయోధులకు రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, వంటి సమరయోధులకు సైతం ఆర్టికల్స్ రాస్తూ వారిని ఎప్పటికప్పుడు చైతన్య పరిచేవారు అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న, నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు, అందిస్తూ బీదవారికి ఆర్థిక సహాయం చేయడం, కుల సంఘాలకు దేవాలయాలకు తన వంతు ఆర్థిక సహాయం అందించడంలో ముందుంటున్న ందుకు వారిని ప్రత్యేకంగా గుర్తించి వారికి ఉత్తమ సేవ పురస్కార అవార్డు అందిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారిని అభినందించారు. అనంతరం ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారి,మాట్లాడుతూ రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు గడుస్తుందన్నారు. నిజానికి జర్నలిస్టులు 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ ఎలాంటి జీతభత్యాలు లేకున్నా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ నిలుస్తున్న వారిని మాత్రం ప్రభుత్వాలు గుర్తించట్లేదన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది అన్నారు. జర్నలిస్టులకు వారు పని చేస్తున్న వారి సంస్థల ద్వారా నెలవారి కనీస వేతనం అందిస్తే బాగుంటుందన్నారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందిస్తున్న రామిరెడ్డి రఘువీరారెడ్డి, ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్న ఎండి కొండోజు నరసింహ చారిని, గుర్తించి వారికి ప్రెస్ క్లబ్ ద్వారా ఉత్తమ సేవా పురస్కార అవార్డులు అందించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చటర్జీ పేరుతో ప్రెస్ క్లబ్ నిర్వహించి వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను గత మూడు సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారిని, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, రఘువీరా రెడ్డి, ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, అల్మైపేట్ ఎల్లం, పోల నవీన్, రాజీవ్ రెడ్డి, శివానందరెడ్డి, రామ గౌడ్, కవిత అమర్ సింగ్, మాజీ కో ఆప్షన్ హైమద్, సందీప్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ జగన్, కృష్ణ , ప్రమోద్, రమేష్, జర్నలిస్టులు శ్రీశైలం, జమీర్, సత్యనారాయణ, వినోద్, రవికుమార్ గౌడ్,తోపాటు బిఆర్ఎస్, బిజెపి, కార్యకర్తలు అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర పెత్తనంనకు వంత పాడుతున్న రేవంత్ రెడ్డి

**తెలంగాణ రాష్ట్ర సొమ్ముతో ఎదిగిన పవన్ కళ్యాణ్**

**తెలంగాణ రాష్ట్రంపై అక్కసు వెళ్లగక్కడం మూర్ఖత్వం.**

**ప్రొఫెసర్ నాగేశ్వరరావును టచ్ చేయలేరు.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**

గద్వాల జిల్లా కేంద్రంలో స్మృతి వనంలో నిర్వహించిన అఖిల పక్షం సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసుకున్నప్పటికీ మన పాలన మన అధికారం మనది అనుకున్నాం. అప్పటి నుండి ఇప్పటికి జరుగుతున్నదంతా ఆంధ్ర పెత్తనం ఈయాల మాట్లాడుతున్నటువంటి వారి పైన ఆంధ్ర పాలకులు కుట్రపూరితంగా కేసులు బనాయిస్తున్నారు ఇది సరైన వైఖరి కాదు ...? ఏదైతే మా తెలంగాణ మాది మా సమస్యలు మేము పరిష్కరించుకుంటామని అనుకున్నామో అవి కలలు కన్నీళ్లు గాని మీగిలాయి ఇయ్యాల తెలంగాణలో మనమే ఎళుతున్నామని సంబరపడిపోతున్నటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు ఆంధ్ర గుప్పెట్లో కీలుబొమ్మలుగానే ఉన్నారు ఇయ్యాల అధికారులు గానీ కాంట్రాక్టులు గాని అందరూ ఆంధ్రావాళ్లే పెత్తనం చేలయిస్తున్నారు మనకు తెలంగాణ బిడ్డలకు వీరి వలన న్యాయం జరగట్లే తెలంగాణలో వాళ్ళ ఆస్తులను ఇంకా బలోపేతం చేసుకుంటున్నారు కానీ ఇక్కడున్నటువంటి బిడ్డలకు మాత్రం ఎలాంటి ఆస్తులు సమకూర్చుట లో ముందుగా తెలంగాణ ప్రభుత్వాలే విఫలమయ్యాయి అన్నారు తెలంగాణ పైన ఎలాంటి అవగాహన లేనటువంటి వారు ఇవాళ తప్పుగా మాట్లాడడం అనేది సిగ్గుచేటు ఒకాయన తెలంగాణ పదమే లేదు అంటాడు పదమే లేకపోతే మరి తెలంగాణలో ఎంతోమంది అమరత్వం పొందారు ఇది తెల్వదా....? ఒకసారి తెలుసుకోవాలని మా తెలంగాణలో కొందరు ఆంధ్ర చెప్రాస్ గాళ్ళు ఆంధ్రావాలా కోసం చేస్తున్నటువంటి పనితీరును మానుకోకపోతే మీకు ఈ తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకరూ ప్రభాకర్ బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు వాల్మీకి తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజ్ టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య సిపిఎం జిల్లా కమిటీ నాయకులు అంజి తెలంగాణ ప్రజాఫ్రెండ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ మైనార్టీ నాయకులు సాధతుల్లా సామాజిక ఉద్యమకారులు రాములు తదితరులు పాల్గొన్నారు

# నర్సాపూర్ రైస్ మిల్లు తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలిరైతులకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించాలివడ్ల కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలినర్సాపూర్లో రైస్ మిల్లులను పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్రైతుల నుంచి వడ్ల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించి వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ సూచించారు. శుక్రవారం నర్సాపూర్ ప్రాంతంలోని పలు రైస్ మిల్లులను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో వడ్ల నిల్వ, ప్రాసెసింగ్ విధానం, రోజువారీ వడ్ల స్వీకరణ, లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని మిల్ యాజమాన్యాలకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వడ్ల నిల్వ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తడిసిన ధాన్యం వల్ల రైతులు నష్టపోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, లోడింగ్, అన్లోడింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిస్థితులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోజువారీ వడ్ల కొనుగోలు, రవాణా వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంట డియస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి



మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్వర్క్ ద్వారా ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ ఆర్డీవో రమాదేవి , ఎలక్షన్ సూపరిండెంట్ గఫార్ ,తహశీల్దార్లు, ఆర్ ఐ లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హవేలిఘనపూర్ పరిధిలోని సీడ్స్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు



**మెదక్ జిల్లా మీడియా టుడే మే 29**

నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులపై కఠిన చర్యలు తప్పవు : ఎసై సత్యనారాయణహవేలిఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీడ్స్ ఢ ఫర్టిలైజర్ షాపుల్లో ఎసై సత్యనారాయణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎంఆర్ఓ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.షాపుల్లోని స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్ తదితర రికార్డులను పరిశీలించి, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎసై సత్యనారాయణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు, కాలం చెల్లిన ఉత్పత్తులతో రైతులను మోసం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని సూచించారు. నాణ్యతలేని లేదా కాలం చెల్లిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా పురుగుమందులు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తరచుగా షాపులపై తనిఖీలు కొనసాగుతాయని, రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## 'కుమురం భీమ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

**-ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ అందరి బాధ్యత-కుమురం భీమ్ త్యాగం దేశానికి స్ఫూర్తి**

**రౌటా సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన**

**'కుమురం భీమ్ జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం-2026'లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29( మీడియా టుడే ):** కుమురం భీమ్ త్యాగం దేశానికి స్ఫూర్తి అని,వారి ఆశయాలతో యువత ముందుకు సాగాలనీ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు నిచ్చారు శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రౌట సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన "కుమురం భీమ్ జల్, జంగల్, జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం-2026" కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, రౌట సంకెపల్లి కేవలం ఒక గ్రామం మాత్రమే కాదని, ఆదివాసీ సమాజ వీరత్వం, త్యాగం, ఆత్మగౌరవం, సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలమని పేర్కొన్నారు.అమర వీరుడు కుమురం భీమ్ ఇచ్చిన "జల్, జంగల్, జమీన్" నినాదం కేవలం మూడు పదాలు కాదని, ప్రకృతి-మనిషి సహజీవనానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. ప్రకృతిని కాపాడే సమాజాన్ని ప్రకృతి కూడా కాపాడుతుందని పేర్కొన్నారు.కుమురం భీమ్ తన హక్కులు, ఆత్మగౌరవం కోసం గొప్ప సైన్యం లేకపోయినా ధైర్యసాహసాలతో పోరాడారని, ఆయన త్యాగం దేశ ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ఉదాహరణగా నిలిచిందన్నారు.ఆదివాసీ మహానేతల ఆలోచనలు, ఆదర్శాలను యువతకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ పేర్కొన్నారు. గ్రామోత్సవం ద్వారా గ్రామీణాభివృద్ధి, సంప్రదాయ విద్య, ఆరోగ్యం, సామాజిక చైతన్యానికి ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమన్నారు.మహిళల సాధికారత లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని గవర్నర్ స్పష్టం చేశారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, విద్య, గౌరవం, స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.దేశం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తున్నప్పటికీ యువత తమ మూలాలను, సంస్కృతిని మరవ కూడదని గవర్నర్ సూచించారు. క్రమశిక్షణ, కఠోర శ్రమ, సమాజ సేవ భావన ద్వారానే విజయాన్ని సాధించవచ్చన్నారు.ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నప్పటికీ, సమాజ భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమని గవర్నర్ పేర్కొన్నారు.రౌటా సంకెపల్లి గ్రామం భవిష్యత్తులో ఆదర్శ ఆదివాసీ అభివృద్ధి, సామాజిక చైతన్యానికి కేంద్రంగా నిలుస్తుందనే విశ్వాసాన్ని గవర్నర్ వ్యక్తం చేశారు.గ్రామోత్సవం నిర్వహించిన నిర్వాహక కమిటీ సభ్యులను, సామాజిక సేవకులను గవర్నర్ అభినందించారు. ప్రకృతిని పరిరక్షిస్తూ, సంస్కృతిని కాపాడుతూ, సమానాభివృద్ధి కలిగిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాజీ గవర్బర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ....ఆత్మ గౌరవ పోరాటానికి పునాది వేసిన పోరాట యోధుడు కొమురం భీం అని పేర్కొన్నారు.వారి స్ఫూర్తి తో నిర్వహిస్తున్న ఈ కార్యమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా రావడం సంతోషకరంగా ఉందన్నారు. భీం జల్ జంగల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం నిజాం నిరంకుశ పాలన పై పోరాటం చేశారన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ గిరిజన కుటుంబాలకు సౌర విద్యుత్తు పలకాలను పంపిణీ చేశారు. అంతకుముందు గవర్నర్ కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కొమురం భీం కాంస్య విగ్రహా ప్రతిష్టాపనకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, కాటేపల్లి వెంకటరమణ, వెడ్మ బొజ్జు పటేల్, పాల్వాయి హరీష్ బాబు, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్పీ నితికా పంత్, నిర్వాహకులు రాయపూడి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు కూలిన భారీ వృక్షం తొలగింపు

**- సమయస్ఫూర్తితో స్పందించిన సెక్యూరిటీ సివిల్ విభాగాలు**



**మణుగూరు,మే29( మీడియా టుడే):**

మణుగూరు ఏరియా, వర్క్‌షాప్ అండర్ బ్రిడ్జ్ ప్రాంతంలో, పీకేఓసీ--2 గనికి వెళ్లే ప్రధాన రహదారిపై గాలివానకు భారీ వృక్షం కూలి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి నెలకొంది.విషయం తెలుసుకున్న వెంటనే ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్ స్పందించి, సివిల్ విభాగం అధికారులు, కేఎసీహెచ్‌పీ విభాగంతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టారు. ఆయన పర్యవేక్షణలో జేసీబీ సహాయంతో కూలిన వృక్షాన్ని తొలగించి రహదారిని పూర్తిగా క్లియర్ చేశారు.దీంతో పీకేఓసీ--2 గనికి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో షిఫ్ట్ జమేదార్, ఇంటెలిజెన్స్ సిబ్బంది ,సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే వేడుకలను పకడ్బందీగా నిర్వహించా లన్నారు .ముఖ్య అతిథిలు ప్రజాప్రతినిధులు, అధికారులు ,ీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు పకడ్బందీగా కల్పించాలన్నారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తుగా మాక్ డ్రిల్ నిర్వహించడంతో పాటు పోలీసు గౌరవ వందనం ఏర్పాటు చేయాలని, బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల ప్రాంగణంలో తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రదర్శన స్టాళ్లను ఆకర్షణీయంగా వినూత్నంగా ఏర్పాటు చేసిన ఉత్తమ శాఖలకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు జిల్లా, మండల, గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలోని స్మృతి వనం, పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలన్నారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగ రావు, మధు మోహన్, ఆర్డీఓ శ్రీనివాసరావు కలెక్టరేట్ ఏఓ భూపాల్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ - ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి.**

**-ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**-డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్‌లపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి**

**--రాజకీయ పార్టీలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలి**

**-ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీజ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను మండలాల వారీగా పరిశీలించి, పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకత తో పని చేయాలన్నారు. ఎస్ఐఆర్ లో భాగమైన మండలాలు, కార్పోరేషన్, మున్సిపాలిటీ సంబంధించి ప్రతి ఓటర్లను మ్యాపింగ్ చేసే విధంగా టార్గెట్ పెట్టుకొని వంద శాతానికి చేరుకోవాలన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నా రన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఆన్‌లైన్ సేవల ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చి, అనర్హులైన ఓటర్ల వివరాలను తొలగించే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్ ఎంట్రీలతొలగింపు జరుగుతుందని తెలిపారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తి స్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీఎల్‌వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ప్రతి బీఎల్‌వోకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిం చనున్నట్లు పేర్కొన్నారు. ముసా యిదా జాబితా ప్రచురణ అనం తరం ప్రజల నుంచి వచ్చే అభ్యం తరాలు, కొత్త క్లెయి మ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థా యిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహి ంచాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.అంతకుముందు శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ -2026 ప్రక్రియ నిర్వహణ, శిక్షణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయక ఎన్నికల నమోదు అధికారులు, బిఎల్ఓలు, సూపర్‌వైజర్‌లతో సహా ఎన్నికల అధికారులకు శిక్షణా కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసీ రాజేశ్వరీ, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, అన్సరీ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దు

**సెన్సస్ ను వేగవంతం చేయాలి.**

**పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 29)**
జనగణన 2027 లో భాగంగా మొదట ఈ ఏడాది చేపట్టిన ఇండ్ల గణనను జూన్ 9వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 2.18 లక్షల ఇండ్లు ఉండగా ఇప్పటివరకు ఎన్నుమరేటర్లు దాదాపు 1.79 లక్షల ఇళ్ల గణన పూర్తి చేశారని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేయాల్సి ఉందన్నారు. చార్జ్ అధికారులుగా ఉన్న తహసిల్దార్ లు, తమ పరిధిలోని సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లతో తరచూ మాట్లాడుతూ జిల్లాలో 95 శాతానికి పైగా హౌస్ లిస్ట్ ఆపరేషన్ జరిగేలా కృషి చేయాలన్నారు.భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలనిఇతర భూ సంబంధ సమస్యలను కూడా అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలోని రేషన్ దుకాణాలను సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దారులు తరచూ తనిఖీలు చేయాలన్నారు. అలాగే పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిఘా ఉంచాలని, అవకతవకలకు పాల్పడే రేషన్ డీలర్లు,సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువు మృతదేహం లభ్యం



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా:నాగారం :మే29**
ఒకటి, రెండు రోజుల వయసు గల నవజాత మగ శిశువు మృతదేహం లభ్యమైనట్లు కీసర పోలీసులు తెలిపారు. కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం డివిజన్ విజయపురి కాలనీ రోడ్ నెంబర్ – 4 లోని దోబీఘాట్ ప్రాంతంలో ఒకటి రెండు రోజుల వయసు ఉన్న నవజాత మగ శిశువును తెలుపు రంగు కవర్లో వదిలి వెళ్లారని ఈ ప్రాంతంలో దుర్వాసన వస్తుందని స్థానిక వాసులు 28న 100 దయల్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కీసర పోలీస్ స్టేషన్ కు చెందిన పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జంగయ్య సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మగ శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం అంబులెన్స్ అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు బిఎన్ఎస్ కేసు నమోదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా కౌడిపల్లి.మే 29 ( మీడియాటుడే )**
శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఎమ్మెల్యే కోటా కింద మంజూరు అయిన ఐదు ఇండ్లలో నాలుగు ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే సునీత రెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటా కింద నర్సాపూర్ నియోజకవర్గంలో 1400 ఇందిరమ్మ ఇండ్లుమంజూరు అయ్యాయన్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంకు రూపాయలు ఐదు లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకొని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాకాలం రాకముందే ఇండ్ల నిర్మాణం త్వరితగతిగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు రాజీ రెడ్డి, సందీప్ కుమార్, పెద్దలు సారా రామా గౌడ్, దుర్గా రెడ్డి, పోల నవీన్ కుమార్, పుందరికం, సంగప్ప, హరీష్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్). ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**బీ.ఎల్.ఓ లు ఇంటింటిని సందర్శిస్తూ సమగ్ర పరిశీలన జరపాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలతో వీడియో కాన్ఫరెన్స్**



**నిజామాబాద్, మే 29 (మీడియా టుడే ప్రతినిధి):**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓ లతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అమలు తీరుపై శిక్షణ, ఓటరు మ్యాపింగ్ పురోగతిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 1950 నుంచి ఇప్పటి వరకు దాదాపు 10 పర్యాయాలు ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీ.ఈ.ఓ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, డబుల్/ డూప్లికేట్ ఎంట్రీల తొలగింపు జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని స్పష్టం చేశారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని, అదే సమయంలో అనర్హులకు అవకాశం లేకుండా నిశిత పరిశీలన జరపాలని సూచించారు. ఒక కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చూడాలని, 1200 మంది ఓటర్ల సంఖ్య దాటితే కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి బీ.ఎల్.వో వద్ద ఎన్యుమరేటర్ ఫారాలు తగినంతగా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. బీ.ఎల్.ఓలకు ఎస్.ఐ.ఆర్ అమలు విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ గురించి, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన ఏర్పడేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితా విడుదల అనంతరం మ్యాపింగ్‌లో లోపాలు ఉంటే సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ ఉంటుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించడం జరుగుతుందని సీ.ఈ.ఓ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్.డీ.ఓ రాజేంద్రకుమార్, బాన్సువాడ ఆర్.డీ.ఓ రవీందర్ రెడ్డి, బోధన్ ఆర్డీఓ విజయ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏ.ఈ.ఆర్.ఓలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**




**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29( మీడియా టుడే ):**
ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్ లతో కలిసి వందేమాతర గీతం ఆలపించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలకు అందించే పౌష్టిక ఆహారం, ప్రజల ఆరోగ్యంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ జిల్లా వైద్య పరంగా అభివృద్ధికి కృషి చేసి రోగులకు మెరుగైన సేవలు ఖండించాలని తెలిపారు. జిల్లాలో 464 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి జిల్లా అధికారులు ఒక్కొక్కరిని దత్తత తీసుకొని, నెలకు సరిపడా మందులు, పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. చాలామంది రోజు దగ్గు, పరువు తగ్గుదల, ఆరోగ్య క్షీణత పై బయటకు చెప్పకుండా లో లోపల మదన పడుతుంటారని, బయటకు చెబితే సమాజం చిన్నచూపు చూస్తారని ఎవరికీ చెప్పకుండా ఆందోళన చెంచుతుంటారని, అలాంటి వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి సరైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. చికిత్స అనంతరం క్షయ వ్యాధి నయం అవుతుందని, చికిత్సలు పొందాలని అవగాహన కల్పించాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు, మత్తుకు బానికై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, నషా ముక్త్ భారత్ వైపు అడుగులు వేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయని, స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. సమాజంలో జరిగే అరాచకాలపై మౌనంగా ఉండొద్దని, ప్రజా వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఆకాంక్షిత జిల్లాలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో శాఖల వారీగా చేపడుతున్న సేవలు, సంక్షేమ అభివృద్ధి పనులపై గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్.పి. నితికా పంత్ జిల్లాలో శాంతి భద్రతల పట్ల, మాదకద్రవ్యాల చర్యలపై వివరించారు.అంతకుముందు హెలికాప్టర్ ద్వారా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్, ఎస్.పి., జిల్లా అధికారులు స్వాగతం పలికిన అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం తీసుకున్న కలెక్టర్ కు ధృవపత్రం ప్రధానం చేశారు. రాష్ట్ర గవర్నర్, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి లకు జిల్లా అధికారులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, అదనపు ఎస్.పి. (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేకుండా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం అందరి ఆకాంక్ష

**జూన్ 9న ఖమ్మంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ విస్తృతస్థాయి సమావేశం**

**-16న రాష్ట్ర మహిళా సదస్సు జయప్రదం చేయండి**

**-ఎస్ డబ్ల్యూ ఎఫ్ నేతలు పోరెడ్డి రవీందర్ రెడ్డి,గడ్డం లింగమూర్తి,బాణాల రాంబాబు పిలుపు.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**
ఆర్టీసీ ఉద్యోగులకు సమస్యలు లేకుండా ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ ఉద్యోగుల భవిష్య నిధి,పొదుపు పరపతి సహకార సంఘం,ఎస్ బి టి,ఎస్ ఆర్ బి ఎస్ సంక్షేమ పథకాలకు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని,ఆర్టీసీ ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా విలీన ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ఆర్టీసీ సిబ్బంది మరియు కార్మికుల సమాఖ్య-ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,ప్రచార కార్యదర్శి పోరెడ్డి రవీందర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు లు ప్రభుత్వానికి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.గురువారం ఉదయం ఖమ్మం లోని సుందరయ్య భవనం లో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన రీజియన్ కమిటీ సమావేశంలో రవీందర్ రెడ్డి,లింగమూర్తి,బాణాల రాంబాబు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.కుడుదుల వెంకన్న సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సమావేశం మౌనం పాటించి నివాళులర్పించింది.ఆర్టీసీ సమ్మె అనంతర పరిస్థితులు,ఖమ్మం రీజియన్ లో కార్మికుల పని పరిస్థితులు,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం తీసుకోవలసిన జాగ్రత్తలు పుస్తకం పట్ల ఆర్టీసీ కార్మికుల స్పందన,ఆర్టీసీ కార్మికుల ఆశలు,ఆకాంక్షలు తదితర విషయాలపై సమావేశం సమీక్షించింది.సమావేశంలో గడ్డం లింగమూర్తి,పోరెడ్డి రవీందర్ రెడ్డి,బాణాల రాంబాబు లు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ ఆంధ్రాలో జరిగిన మాదిరిగా సమస్యలు ఉండకూడదని అందుకోసమే సమస్యలు లేకుండా,రాకుండా విలీన ప్రక్రియ చేపట్టాలనేదే ఎస్ డబ్ల్యూ ఎఫ్ వైఖరి అని స్పష్టం చేశారు.మారిన పని పరిస్థితులకు అనుగుణంగా కండక్టర్లు,డ్రైవర్లు,మెకానికులు,ఆఫీస్ స్టాఫ్,మహిళలు తదితర కేటగిరి వారీగా సదస్సులు జరిపి ప్రత్యక్షంగా కార్మికులు,ఉద్యోగుల నుండి సమస్యలను సేకరించి యాజమాన్యానికి నివేదించడం కోసమే వ్యయప్రయాసలతో సదస్సులు నిర్వహిస్తున్నామని, అందుకని ఎస్ డబ్ల్యూ ఎఫ్ సదస్సుల పేరుతో చేస్తున్న ఈ ప్రయత్నాన్ని విమర్శించడం మానుకొని సహకరించాలని వారు హితవు పలికారు.రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం, ఐఏఎస్ ల కమిటీ ఆర్టీసీలోని కార్మిక సంఘాలన్నింటినీ పిలిచి చర్చలు జరుపుతూ ఉంటే ఇంకా మా ఆరు సంఘాల జెఏసి తోనే చర్చించాలి అనడం కార్మిక వర్గం గమనించాలన్నారు. ఆర్టీసీకి కార్మిక వర్గం అనైక్యతతో మనకే నష్టం కలుగుతుందన్నారు.అందుకని బేషజాలకు పోకుండా ఆర్టీసీ కార్మికుల అందరికీ మంచి జరగటం కోసం ఐక్యత కోసం సంఘాలు ఆలోచించాలని సూచించారు.ఆర్ పి ఎస్ 2021లో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు నష్టం కలిగించే అంశాలను యాజమాన్యానికి మెమోరాండం ద్వారా తెలియజేశామని,నష్ట నివారణ చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరినట్లు వారు తెలిపారు.ఖమ్మం రీజియన్ అధ్యక్ష కార్యదర్శులు గుండు మాధవరావు పిట్టల సుధాకర్ లు మాట్లాడుతూ ఖమ్మంలో జూన్ 9వ తేదీన రీజియన్ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని,జూన్ 16వ తేదీన రాష్ట్ర మహిళా సదస్సు ఖమ్మం లోనే జరుగుతుందని అందుకని రెండు కార్యక్రమాల జయప్రదం కోసం డిపో కమిటీల ఆధ్వర్యంలో ఇప్పటి నుంచే కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు, కురవటి ప్రతాప్,భూక్యా బాలకృష్ణ,ఇసనపల్లి సామ్యేల ్,గుగ్గిళ్ళ రోశయ్య, కుడుదుల వెంకన్న,గడ్డం వెంకటయ్య,సరిత,డి.ఎన్.రావు రేగళ్ల నరసింహారావు, లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
శనివారం,మే 30, 2026

## దళిత క్రైస్తవులకు ఎస్ సి హోదా కల్పించాలి

**జస్టిస్ కేజీ బాలకృష్ణ నకు తర నివేదికను**

**సమర్పించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే అంశంపై అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడినటువంటి ప్రత్యేక కమిటీ చైర్మన్ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కి న్యూడిల్లీలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన నివేదికను సమర్పించారు. 200 పైగా పేజీలతో కూడిన ఈ నివేదికలో దళిత క్రైస్తవులకు సంబంధించిన విద్యా,వైద్య,సామాజిక ,సాంస్కృతిక ,ఆర్థిక పరిస్థితులను పేర్కొంటూ వారికి ఎస్సీ హోదా, రాజ్యాంగ హక్కులను కల్పించాలని కమిటీకి ఎమ్మార్పీఎస్ తరుపున విజ్ఞప్తి చేశారు. అలాగే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు మరియు సామాజిక వివక్షత , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఇతర అంశాలు ,కుల వ్యవస్థ ప్రభావం మొదలగు అంశాలను ఈ నివేదికలో పొందుపరిచి సుదీర్ఘ కాలంగా నలుగుతున్న సమస్య పరిష్కారం కోసం కమిటీ ముందు కొన్ని ప్రతిపాదనలు పెట్టడం జరిగిందన్నారు.

## జూన్ 3వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశాలు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య**

కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29,( మీడియా టుడే ): రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం జూన్ 20వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు బార్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, బీమా సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులతో, సాయంత్రం 4 గంటలకు పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల అధికారులతో జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవనంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ సమస్యల కేసులు, వివాహం, కుటుంబ కలహాల కేసులు, మోటార్ వెహికల్ ప్రమాద కేసులు, ఎన్.ఐ. యాక్ట్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులతో పాటు ఇతర కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ పంపిణీ

**-మజ్జిగ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్**

**ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రగతి క్లబ్ సభ్యులు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 29(మీడియా టుడే )**

ఎండల తీవ్రతతో అలసిపోతున్న కాంట్రాక్ట్ కార్మికులకు చల్లని ఉపశమనం కలిగిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఎన్టిపిసి జ్యోతి నగర్ ప్రగతి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కొమురవెల్లి సుధాకర్ నిర్వహణలో ఎన్టిపిసి లేబర్ గేట్ టు ఎదుట సుమారు 1000 మంది కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుర్ర శంకర్ గౌడ్ పాల్గొని కార్మికులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు మిట్టపల్లి అనిల్ రావు, గుండేటి కిషోర్, బుర్ర దేవేందర్ గౌడ్ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి చీఫ్ ఆర్గనైజర్ కొమరవెల్లి రాహుల్, లక్ష్మణమూర్తి మరియు ఇతర సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. "మనిషికి సేవే మహోన్నత ధర్మం" అనే సందేశాన్ని చాటుతూ వేసవి వేడిలో కార్మికులకు చల్లని మజ్జిగ అందించి క్లబ్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.

## పిల్లల భాగస్వామ్యం అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర



**కోదాడ, మే 29 (మీడియా టుడే)-:**

మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో నెమలిపురి ఆర్ ఆర్ సెంటర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్ర స్థాయిలో పిల్లల భాగస్వామ్యం అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పాలకీ సురేష్ పాల్గొని మాట్లాడుతూ తల్లుల సహాయక బృందాలు, గర్భిణీ స్త్రీలు, 2 సంవత్సరాల లోపు పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించి ఆ కుటుంబాల నుండి భర్తలను, తాతామామ్మలను ఆహ్వానించి వారికి అవగాహన కల్పించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు వారికి ధన్యవాదాలు తెలిపారు. పోషణ, ఆరోగ్యం, వాష్, భద్రత, రక్షణ, బాధ్యతాయుతమైన పెంపకంపై దృష్టి సాధించాలని అన్నారు. పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తల్లులు, తండ్రులు, సంరక్షకులతో ఆటల సెషన్‌లు నిర్వహించండం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ,తల్లుల, అంగన్వాడి టీచర్ నాగమణి కృష్ణవేణి ఆదిలక్ష్మి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ద్రోహదపడతాయి

**గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయి.**

**డీఎస్పీ శ్రీనివాసరెడ్డి**



**కోదాడ, మే 29 (మీడియా టుడే)-:**

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ద్రోహదపడతాయని డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో యలమర్తి అంబేద్కర్( కానిస్టేబుల్) ఆధ్వర్యంలో టిపిఎల్ లీగ్ క్రికెట్ సీజన్ 2 టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్పి శ్రీనివాసరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉన్న ప్రతి యువతి, యువకులు క్రీడారంగానికి ప్రాధాన్యత ఇస్తూ, రకరకాల క్రీడల్లో పాల్గొంటూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో గుర్తింపు పొందుటకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఈ గ్రామానికి, ఈ రాష్ట్రానికి ఈ దేశానికే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని అన్నారు. క్రీడలతోపాటు కష్టం అనుకోకుండా ఇష్టంతో చదివి మంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలుసంపాదించి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన గ్రామానికి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచి అమరబోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పులి సులోచన రావు, 8వ వార్డు నెంబర్ కొండపల్లి నాగమ్మ లచ్చయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు యలమర్తి శౌరి, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బాలేబోయిన వేలాద్రి, బాలే బోయిన వెంకన్న, కత్తుల భగత్, మాజీ వార్డ్ నెంబర్ కనకరత్నం ఆదాం, తొగర్రాయి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండపల్లి బిక్షం, క్రికెట్ టీం కెప్టెన్ మంద నరసింహారావు, చుక్క పుల్లారావు, అమరబోయిన శ్రీహరి, శీలం నవీన్, దాసరి నాగేంద్రబాబు, క్రికెట్ టీం సభ్యులు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఏర్పాట్లు కల్పించని పాపన్నపేట తహసీల్దార్



**మెదక్ జిల్లా మీడియా టుడే మే29**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో సరిపోని గదిలో తహసీల్దార్ ఏర్పాటు చేయడంపై ప్రజా ప్రతినిధులు,లబ్దిదారులు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కులు అందుకోవాలని వచ్చిన లబద్ధిదారులు ఒకరిపై ఒకరు పడే విదంగా ఉండడంతో ప్రజా ప్రతినిధులు ఆరు బయటే నిలుచొవలసి వచ్చింది. సరిపోని గదిలో వంద మందికిపైగా లబ్ధిదారులతో నిర్వహించిన చెక్కుల పంపిణి కార్యక్రమం అస్తవ్యస్థంగా మారింది. "అరవైలో వంద" అన్నట్లుగా చిన్న సమావేశ మందిరంలో భారీ సంఖ్యలో లబ్ధిదారులను కూర్చోబెట్టడంతో ప్రజా ప్రతినిధులు లబ్దిదారులు, కార్యకర్తలు,తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఎమ్మెల్యే పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా పదేపదే నిలిచిపోవడంతో చీకట్లోనే కార్యక్రమం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరెంట్ దోబూ చులాటతో లబ్ధిదారులు,అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు. సరిపడా ఏర్పాట్లు లేకపోవడంతో కొందరు ప్రజాప్రతినిధులు,మహిళలు సమావేశ మందిరం బయటే నిలబడాల్సి వచ్చింది. లబ్ధిదారులకు చెక్కులు అందజేసే కార్యక్రమం కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా అధిక సంఖ్యలో ప్రజలను పిలవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం తాగునీరు, ఫ్యాన్లు,విద్యుత్ బ్యాకప్ వంటి సౌకర్యాలు కూడా లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# సమాజ మార్పు కోసం స్వేరోల పాత్ర కీలకం

**జిల్లా అధ్యక్షులు మీ రాజేష్**



**వికారాబాద్ మీడియా టుడే జిల్లా, మే 29:**

భవిష్యత్ తరాల పురోభివృద్ధికి మరియు సమాజంలో ఆశించిన మార్పు తీసుకురావడంలో స్వేరోల పాత్ర ఎంతో కీలకమని స్వేరోస్ నెట్వర్క్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మీ రాజేష్ అన్నారు. ఒక మహోన్నత ఆశయంతో ఏర్పడిన స్వేరోస్ నెట్వర్క్ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి స్వేరోపై ఉందన్నారు. జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి స్వేరో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథంతో కూడిన చైతన్యాన్ని తీసుకురావడంలో స్వేరోలు ముందుండాలని సూచించారు. రాబోయే రోజుల్లో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి పక్కా కార్యాచరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువతను, చదువుకున్న మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక అభివృద్ధికి కమిటీల ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యా, క్రీడా రంగాల్లో జిల్లా స్వేరోలు ప్రత్యేక ముద్ర వేయాలని ఆయన ఆకాంక్షించారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా స్వేరోస్ నెట్వర్క్ పనిచేస్తుందని తెలిపారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రతి ఒక్కరినీ చైతన్యపరుస్తామని, వికారాబాద్ జిల్లాను స్వేరోస్ ఆశయాల సాధనలో అగ్రగామిగా నిలుపుతామని జిల్లా అధ్యక్షులు మీ రాజేష్ ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణకు కీర్తి తెచ్చిన యువ కెప్టెన్ కృష్ణ

**మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి విజయ ప్రస్థానం.**

**- యువ క్రీడాకారులకు ఎంతో ఆదర్శం.**



**మహబూబ్‌నగర్. మే29(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట్ మండలం, సిద్దోటం గ్రామానికి చెందిన ఎన్. కృష్ణ. తల్లిదండ్రులది వ్యవసాయదారిత కుటుంబమైన తన కుమారుని ప్రతిభను ప్రోత్సహిస్తూ ముందుకు సాగించిన తల్లిదండ్రులు పలువురికి ఆదర్శం. తన అసాధారణ ప్రతిభతో తెలంగాణ క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపును సంపాదిస్తున్నాడు. చిన్న గ్రామం నుంచి ప్రారంభమైన అతని ప్రయాణం నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గర్వకారణంగా మారింది. 2021లో తన క్రీడా ప్రయాణాన్ని ప్రారంభించిన కృష్ణకు మొదటి ప్రేరణగా నిలిచింది తన పాఠశాల పీఈటీ సీనయ్య ఆయనకు అందించిన శిక్షణ, క్రమశిక్షణ, ప్రోత్సాహంతో కృష్ణ క్రీడల్లో వేగంగా ఎదిగి రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి చేరుకున్నాడు. లాక్రోస్ క్రీడలో తెలంగాణ అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన కృష్ణ తన నాయకత్వంలో తెలంగాణకు తొలిసారిగా సిల్వర్ మెడల్ అందించి చరిత్ర సృష్టించాడు. ఈ ఘనతతో తెలంగాణ క్రీడా చరిత్రలో తన పేరును స్వర్ణాక్షరాలతో లిఖించుకున్నాడు. గత వారం రోజుల క్రితం చెన్నైలో లాక్రోస్ సౌత్ జోన్ నేషనల్ లో పాల్గొని విశేష ప్రతిభను కనబరుస్తూ రాష్ట్రముకు సిల్వర్ మెడల్ తీసుకురావడంలో తన టీముకు తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు ఎంతో ఆదర్శంగా నిలిచారు ఈ క్రీడా పోటీలో దాదాపు పది నుంచి పదిహేను గోల్స్ కొడుతూ తన టీముకు ముందుండి నడిపించారు. ఇప్పటివరకు లాక్రోస్‌లోనే 7కు పైగా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న కృష్ణ, ఇతర క్రీడలతో కలిపి మొత్తం 20 నుండి 25 జాతీయ పోటీల్లో తన ప్రతిభను నిరూపించాడు. అంతేకాకుండా అంతర్జాతీయ క్రీడాకారుడిగా భారతదేశ ప్రతిష్టను పెంచుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రస్తుతం మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న కృష్ణ విజయాల వెనుక ఆ కళాశాల మద్దతు ఎంతో గొప్పదని పేర్కొన్నాడు. క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, టోర్నమెంట్స్ కి వేలడానికి ప్రోత్సాహం అందించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల కలలకు రెక్కలు తొడుగుతున్న సంస్థగా మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల నిలుస్తోందని అన్నారు. "గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ వేదిక వరకు చేరుకోవడం కష్టం అయినా అసాధ్యం కాదు" అని నిరూపిస్తున్న ఎన్. కృష్ణ తన పట్టుదల, క్రమశిక్షణ, కఠోర శ్రమతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. తెలంగాణ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ యువ కెప్టెన్ మరిన్ని పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా మారాలని అనుదీప్ రెడ్డి ఇండియా టీం కెప్టెన్ మరియు పీఈటీ శీనయ్య ఆకాంక్షిస్తున్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, మే 29**

మానూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, తూకం విధానం, నాణ్యత ప్రమాణాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, తూకాల్లో పారదర్శకత పాటించాలని అధికారులకు



సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దన్నారు. రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం ఇదేనని, రైతులు పండించిన పంటలో చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి రైతుకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధరెడ్డి నియోజకవర్గ యువ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీకాంత్ పీఏసీఎస్ చైర్మన్, మాణిక్‌రావు పాటిల్, సచిన్ పాటిల్, నగల్‌గిద్ద మండల యువ కాంగ్రెస్ అధ్యక్షుడు, స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కామెర సాత్విక్ కు రైజింగ్ స్టార్ అవార్డు

## -నాట్య ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 29(మీడియా టుడే )**

పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం జనగామ గ్రామానికి చెందిన యూట్యూబ్ స్టార్ "కామెరా సాత్విక్" కు "రైజింగ్ స్టార్ అవార్డు" ఘనంగా ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని భాస్కర ఆడిటోరియంలో ప్లానెట్ డీ డాన్స్ స్టూడియో అధినేత డాక్టర్ దాసరి ప్రవీణ్ కుమార్ (చంటి మాస్టర్) ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వేణు ఉడుగుల (విరాటపర్వం), సాయిలు కాంపాతి (రాజు వెడ్స్ రాంబాయి), అభిలాష్ రెడ్డి (బైకర్ చిత్రం) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్య కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దర్శకుడు వేణు ఉడుగుల చేతుల మీదుగా కామెరా సాత్విక్‌కు "రైజింగ్ స్టార్ అవార్డు"ను ప్రదానం చేశారు. ఈ వేడుకలో ఇతర రాష్ట్రస్థాయి నృత్య పోటీలు మరియు అవార్డుల కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి .ప్లానెట్ డీ డాన్స్ స్టూడియో 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు దాసరి ప్రవీణ్ కుమార్ తెలిపారు. పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు తెలుపుతూ, విజేతలకు మరియు ప్రతిభావంతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో విజయవంతంగా ముగిసిన బీజేపీ రెండ్రోజుల శిక్షణ తరగతులు



**నిజామాబాదు మే29 (మీడియా టుడే ప్రతినిధి):**

భారతీయ జనతా పార్టీ ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ముఖ్య కార్యకర్తల శిక్షణ తరగతులు అత్యంత ఉత్సాహభరిత ముగిశాయి. పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన విజయవంతంగా జరిగింది.మొదటి రోజు ఈ శిక్షణ తరగతులను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ గల సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ . ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొని అంశాన్ని తీసుకొని పార్టీ భవిష్యత్ గురించి సలహాలు సూచనలు చేయడం జరిగిందిరెండవ రోజు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్ కుమార్ పాటిల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల్లో గెలవాలంటే పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ప్రతీ బూత్ కమిటీని క్రియాశీలం చేసి, ఓటర్లతో మమేకం కావాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులు కేవలం పార్టీని బలోపేతం చేయడానికి మాత్రమే పరిమితం కాదని, కార్యకర్తలలో క్రమశిక్షణను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ఉద్దేశించినవని ఉద్ఘాటించారు. "వ్యక్తుల కన్నా పార్టీ మిన్న, పార్టీ కన్నా దేశం మిన్న" అనే సిద్ధాంతాన్ని గుర్తుచేస్తూ.. కార్యకర్తలు ఎల్లప్పుడూ దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేయడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, ఆ దిశగా క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త అలుపెరగకుండా శ్రమించాలని దిశానిర్దేశం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి . స్రవంతి రెడ్డి . మోడపాటి ప్రకాష్ రెడ్డి . మోహన్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి , భారత్ రెడ్డి, జిల్లా పదాదికారులు, మండల అధ్యక్షులకు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొంటున్న అంజనీపుత్ర

## ఉత్తర తెలంగాణలో పేరుగాంచిన అంజనీపుత్ర ఎస్టేట్స్

## సామాజిక బాధ్యతగా సేవ కార్యక్రమాల నిర్వహణ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మే 29 2026:** జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకం, అభిమానంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో దిగ్గజ సంస్థగా ఎదిగారు. జిల్లాలో అనేక వెంచర్లు ప్రారంభించి, రియల్ ఎస్టేట్ రంగంలో తన ప్రయాణాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్నారు. మధ్య తరగతి, ధనిక వర్గాల సొంత ఇంటి కలను నెరవేరుస్తూ, జిల్లాలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తనకంటూ ప్రస్థానాన్ని గణనీయంగా కొనసాగిస్తుంది. ఈ క్రమంలో జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ లేమూరు గ్రామంలో అంజనీపుత్ర యాజమాన్యం అనుబంధ సంస్థ ఎవర ఎస్కేప్స్ పేరుతో నూతనంగా వెంచర్ను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో అనేక వెంచర్లను ప్రారంభించి, విజయవంతంగా విక్రయాలు నిర్వహించిన అంజనీ పుత్ర యాజమాన్యం వెంకటాపురం లేమూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్లో సైతం వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొంటుందని అనడం లో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వివిధ ప్రాంతాలలో వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందిన అంజనీ పుత్ర సంస్థ తన సుదీర్ఘ ప్రయాణంలో ఈ నూతన వెంచర్ తో మరో కొత్త మైలు రాయిని సొంతం చేసుకుంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా నమ్మకమైన సంస్థగా జిల్లా తోపాటు ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా అంజనీపుత్ర సంస్థకు బలమైన వినియోగదారుల మద్దతు కలదు. ప్రజల విశ్వాసం, వినియోగదారుల నమ్మకం, డైరెక్టర్ల కృషి ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణలో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ స్థానంలో కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి, ఇతర డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రజల ఆదరాభిమానాలు, వినియోగదారుల నమ్మకంతో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకోవడం విశేషం.

**సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల నిర్వహణ**

అంజనీ పుత్ర సంస్థ రియల్ ఎస్టేట్ రంగం తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది.




జిల్లాలో ఏ కార్యక్రమం నిర్వహించిన అంజనీపుత్ర వైపు ప్రజలు చూస్తుంటారు. ఏ కార్యక్రమానికైనా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వివిధ కార్యక్రమాలకు సహాయం అందజేసి, వారి మనుగడను తోడ్పాటు అందిస్తూ, ప్రజల నమ్మకాన్ని, నెరవేరుస్తున్నారు. ఎంతోమంది క్రీడాకారులకు, కళాకారులకు చేయూతనందించడంలో అంజనీపుత్ర యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటు వస్తుంది. అనేక సామాజిక, ఆధ్యాత్మిక, క్రీడ కార్యక్రమాల్లో అంజనీపుత్ర యాజమాన్యం సామాజిక బాధ్యతగా సహాయం అందజేస్తున్నారు. అదే పరంపరను కొనసాగిస్తూ, అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ దిగ్గజ రియల్ ఎస్టేట్స్ సంస్థగా ఉత్తర తెలంగాణ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించి, తనతో పాటు పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మరో దిగ్గజ సంస్థగా ఎదుగుతుందని మార్కెట్ వర్గాలు ధీమాగా తెలుపుతున్నాయి.

# జిల్లాలోఅధికఉష్ణోగ్రతనమోదు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే 28**

: జిల్లాలో నమోదు అవుతున్న అధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్శర్మసూచించారు. జిల్లాలో తీవ్ర ఎండలు నమోదవుతున్నాయని, నిన్న జిల్లా గరిష్ట ఉష్ణోగ్రత 46.2లీజ నమోదైందని తెలిపారు. వాతావరణ శాఖ ముందస్తు సూచనల ప్రకారం రాబోయే మూడు రోజుల్లో కూడా ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలో తీవ్రమైన వేడి పరిస్థితులు కొనసాగుత న్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలన్నారు. లిప్రజలకు సూచనలు"మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లడం తగ్గించాలి.ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటిద్రవాలనుతీసుకోవాలి.తేలికపాటి, ఖద్దరు దుస్తులు ధరించాలి.వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తలనొప్పి, అలసట, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించి వైద్య సేవలుపొందాలి.వైద్యాధికారులు తగిన వైద్య సదుపాయాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి



**భూపాలపల్లి/ మీడియా టుడే మే 29**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ఐఆర్-- 2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్ ఐ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్ పల్లి వాసి కి గిన్నిస్ వరల్డ్ రికార్డ్

## మొదటి 2 వ.సారి అగస్టీవ్ చేతుల మీదుగా

## గిన్నిస్ రివార్డ్ పత్రం అందుకున్న ఇన్నాల రాజు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 29**

2వ సారి గినినెస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది వెల్దండ మండలం కంటోన్ పల్లి గ్రామనికి చెందిన ఇన్నాల రాజుకి మొదటిసారి డిసెంబర్ 1,2024 లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందుకోవడం జరిగింది అలాగే ఫిబ్రవరి 2... 2026 సికింద్రాబాద్ లో జోరాస్ట్రైన్ క్లబ్ కన్వెన్షన్ హాల్ లో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు 22 దేశానికి చెందిన 2000 మంది సభ్యులు హాజరయ్యారు అంధులో ఇన్నాల రాజు కి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వరించింది గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని విక్టరీ ఆడిటోరియం గచ్చిబౌలి లో అగస్టిన్ దండంగి హాల్లేల్ మ్యూజిక్ స్కూల్ ఇంటర్నేషనల్ వారు ఈ అవార్డ్ ను అందించడం జరిగింది

# కందికట్కూరు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులకు , సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ సర్పంచ్ చింతపల్లి విజయమ్మ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే , మే 29**

: ఇల్లంతకుంట మండలం కంది కట్కూర్ గ్రామంలో బుధ , గురువారం, రెండు రోజుల పాటు జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐపీఎస్ , రూరల్ సీఐ నాగేశ్వర్ రావు , స్థానిక ఎస్ఐ అశోక్ , రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు , జాతరకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణ లో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసారు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి , బండ్ల ప్రదక్షణ రోజు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగించారు జాతర మహోత్సవాలకు కట్కూరు గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా జిల్లా పోలీస్ అధికారి ఎస్పీ మహేష్ బి గీతే , రూరల్ సీఐ నాగేశ్వరరావు , స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ , లతో పాటు పోలీస్ సిబ్బంది కి గ్రామ సర్పంచ్ చింతపల్లి విజయమ్మ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు తో పాటు గ్రామ పంచాయితీ పాలకవర్గం , వివిధ ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

# డాక్టరేట్ అవార్డు గ్రహీతఅయిల్ సదానందం గౌడు కు హృదయ పూర్వకలిహార్థిక శుభాకాంక్షలు

## TNGO నాగర్ కర్నూల్ జిల్లా అద్యక్షులు

## లిబావండ్ల వెంకటేష్



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి మే 29**

యునైటెడ్ అమెరికన్‌యూనివర్సిటీ చేచెన్నై ,భారతీయ విద్యా భవన్ లోసామాజిక విద్యావేత్తతెలంగాణ ఉద్యమకారులుఅయిల్ సదానందం గౌడు 26 ఏండ్లుగా విద్యారంగం లోచేస్తున్న సేవలకు గుర్తింపుగామే17 వ తేదీ ఆదివారం రోజుడాక్టరేట్ పురస్కారం స్వీకరించినఈ శుభ సందర్భంగాుచీ+ూ జిల్లా అధ్యక్షులులిబావండ్ల వెంకటేష్ వీరమల్ల వెంకటస్వామి శాలువా కప్పి సన్మానించారు

## అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు




**రాయికల్-మీడియా టుడే-మే 29:**
రాయికల్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో మహిళ వారోత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆడెపు భాస్కర్ అధ్యక్షతన ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన, మూడు సంవత్సరాల లోపు పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని... ఎక్కువ మోతాదులో ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు, మొలకెత్తిన గింజలు ఎక్కువ శాతం తీసుకోవాలని సూచించారు. డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ మధు మాట్లాడుతూ పిల్లలకు జంకు ఫుడ్ పెట్టవద్దని.. ఇంట్లోనే ఆహార పదార్థాలు తయారుచేసి పెట్టాలని అన్నారు. డిఎంసి కొండయ్య మాట్లాడుతూ పనిచేయు స్థలాల యందు ఆడవారిపై లైంగిక వేధింపులు జరిగితే చట్టాలు దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, సిడిపిఓ జయప్రద, ఎంఈఓ రాఘవులు, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల వద్ద ధాన్యం 24గంటల్లో అన్లోడింగ్ చేయాలి



**రాయికల్-మీడియా టుడే-మే 29:**
రైస్ మిల్లుల వద్ద ధాన్యం 24గంటల్లో అన్లోడింగ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత సూచించారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం... శివమనణి రైస్ మిల్లును అదనపు కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు సూచించారు. కేంద్రాలలో హమలీలు తగిన సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి లారీలను ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ట్రక్ షీట్ నమోదు, ట్యాబ్ ఎంట్రీలు వంటి అన్ని డాక్యుమెంటేషన్ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకత పాటించడంతో పాటు రైతులకు సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఆర్ఐలు పద్మయ్య, దేవాదాసు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల కు హెల్త్ కార్డ్ ప్రభుత్వమే ఇస్తుంది

### పెన్షనర్స్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ కే రామ్మోహన్రావు

**నిజామాబాదు మే29 (మీడియా టుడే ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన హెల్త్ కార్డు లు ఇచ్చే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటున్నట్లు ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ ప్రకటించారని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ రామ్మోహన్రావు తెలిపారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వద్ద ఉన్న సమాచార ఆధారంగా పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, వారిపై ఆధారపడ్డ వారికి నూతన హెల్త్ కార్డులు జారీ అవుతాయని ఆయన తెలిపారు. ఇంకా ఏదైనా అదనపు సమాచారం, మార్పులు చేర్పులు, ఉంటే సంబంధిత ఎస్ టి ఓ లను ట్రెజరీ అధికారులను సంప్రదించాలని వారు పేర్కొన్నారు. దీనికి ఎలాంటి టైం లిమిట్ లేదని అవకాశాన్ని బట్టి వారు హెల్త్ కార్డులో మార్పులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

## పంట వ్యర్థాలను తగలబెడితే కఠిన చర్యలు తప్పవు :

**ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్**

**నిర్లక్ష్యపు నిప్పుతో ప్రాణాలకు హాని , ఆస్తులకు ప్రమాదం...**

**రైతులకు అధికారుల హెచ్చరిక...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 29**
పంట వ్యర్థాలను పొలాల్లో తగలబెట్టే రైతులపై కఠిన చర్యలు తప్పవని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ హెచ్చరించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల భూమిలోని సారవంతమైన నేలలు దెబ్బతినడమే కాకుండా, పంటకు మేలు చేసే బ్యాక్టీరియా నశిస్తుందని ఆయన వివరించారు. ఈ మేరకు మండల ప్రజలకు, రైతులకు ఆయన స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పంట వ్యర్థాలను తగలబెట్టేవారిపై జీవో నెంబర్ 27 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ నిప్పు వల్ల ఇతర రైతుల పొలాలు, విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, పైపులైన్లు కాలిపోవడమే కాకుండా, ప్రాణనష్టం జరిగితే సంబంధిత వ్యక్తులపై నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల బుధవారం రోజు తాళ్లపల్లి గ్రామ శివారులో వరి పొలంలో గడ్డికి నిప్పు పెట్టగా, ఎలుక నారాయణ అనే




రైతు అదే మంటల్లో చిక్కుకుని మరణించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే, అనంతారం గ్రామ పంచాయతీ పరిధిలో ఇలాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల సుమారు 300 ఎకరాల్లో పంట కాలిపోయి, పదిమంది రైతులు తీవ్రంగా నష్టపోయిన ఘటనలను ఆయన ప్రస్తావించారు. కావున, రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యర్థాలను తగలబెట్టకుండా, వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఎస్సై కోరారు.

## రాధాకృష్ణ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మే 29:**
రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, మాదాపూర్ డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ జన్మదినం , వివాహ వార్షికోత్సవం సందర్భంగా మాదాపూర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి గజమాల వేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఇరువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగల రాధాకృష్ణ యాదవ్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తూ, కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాసేవలో నిరంతరం ప్రజల కోసం పాటుపడే మీరు ఎల్లవేళలా ఇలాగే సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నాను తెలిపారు. ఇటువంటి ఆనందకరమైన పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను చేరుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. మాదాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, పార్టీకి ఆయన చేస్తున్న కృషి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, వరలక్ష్మీ ధీరజ్,సీనియర్ నాయకులు సుమన్, శ్రీధర్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ కేసుల కొట్టివేత

**స్వాగతించిన అనంచిన్ని వెంకటేశ్వరరావు**

**అడ్వకేట్ సంగెం సుధీర్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు**

**హైకోర్టు అడ్వకేట్ యల్లంకి పుల్లారావుకు కృతజ్ఞతలు**

**ప్రముఖ పాత్రికేయులు రవిప్రకాష్ కు ధన్యవాదాలు**

**(ఆదిలాబాద్ న్యాయస్థానం నుంచి న్యాయవాద విద్యార్థి శ్రీ విష్ణు శివ పరమాత్మ)**





ఆరు సంవత్సరాల క్రితం నాటి నియంత ప్రభుత్వంపై పోరాడుతున్న ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, ఈ దశాబ్ది ఉత్తమ పాత్రికేయ అవార్డు గ్రహీత అనంచిన్ని వెంకటేశ్వరరావుపై సంకసర్ల సువర్ణ అనే మహిళ పెట్టిన రెండు కేసులను ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు కొట్టివేసింది.

**అసలేం జరిగింది.?:**
గత ప్రభుత్వంలోని ఒక బ్యాచ్‌తో కుమ్మక్కైన కొందరు అనంచిన్ని వెంకటేశ్వరరావుపై కేసులు పెట్టడంలో తహతహలాడారు. అందుకోసం ఒక మహిళను ఎన్నుకున్నారు. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అప్పటికే ఎలాంటి ఆధారాలు లేకుండా రెండు కేసులు పెట్టిన సంకసర్ల సువర్ణచేత సుమారు 50 రోజుల క్రితం వాట్సాప్‌లో కులం పేరుతో తిట్టినట్లు కట్టు కథ అల్లారు. అందుకు తోడుగా ఓ ఏడుపు వీడియో కూడా విడదల చేసింది.రెండో కేసు: ఈ కేసుకు ముందు ఖమ్మంలో వాకింగ్ చేస్తున్న అనంచిన్ని వెంకటేశ్వరరావును కిడ్నాప్ చేసి హైదరాబాద్ తీసుకువచ్చారు. ఒక్కసారిగా కంగుతిన్న గత ప్రభుత్వం అదే రోజు విడుదల చేసింది.

**ఇదీ కుట్ర:**
కిడ్నాప్ అనంతరం 4 రోజుల తర్వాత మైలార్ దేవులపల్లిలో పోలీసులు స్వీమోటో కేసు నమోదు చేయగా.. ఇక్కడ కూడా సంకసర్ల సువర్ణ రంగ ప్రవేశం చేసి అదే రోజు రాత్రి 2వ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో సుమారు 40 రోజులు అనంతరం 'నెట్ కాల్' బాగోతానికి తెర లేపింది. అనంచిన్ని వెంకటేశ్వరరావు సెల్ ఫోన్ నెంబర్ కు అసలు నెట్ కాల్ సౌకర్యం లేకపోవడం గమనార్హం.





**కోటి రూపాయల కథ - కోర్టులో మరో విధంగా..:**
సంకసర్ల సువర్ణ గత ఆరేళ్ళుగా "కోటి రూపాయలు ఇస్తానంటే నేను లొంగలేదని" బొంకుతూ వచ్చింది. తీరా కోర్టులో వాంగ్మూలం ఇస్తూ... 'కోటి రూపాయలకు పరువునష్టం నోటీసు' అంటూ చెప్పడం జరిగింది.

**చెల్లితో అక్రమ సంబంధం:**
బావమరిది భార్యతో అనంచిన్ని వెంకటేశ్వరరావుకు లింకు పెడుతూ అవాకులు చవాకులు పేలింది. బిడ్డ ఇక్కడ కూడా అడ్డంగా దొరికింది.

### కోర్టు తీర్పులను స్వాగతించిన అనంచిన్ని వెంకటేశ్వరరావు



ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను తాను స్వాగతిస్తున్నట్లు అనంచిన్ని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా కోర్టు వద్ద తనను కలిసిన విలేఖరులకు చెప్పారు. ఇక ఇతర కేసుల విషయంలో తన న్యాయవాదులందరూ వేగంగా న్యాయపరమైన పనులు చెపట్టాలని అంతే కాకుండా ఇక నుంచి చిన్న అసంబద్ధంగా ఎవరు మాట్లాడినా వెంటనే ఆధారాలతో న్యాయస్థానంలో కేసులు వేయాలని ఆయన కోరారు. 'నాటి ప్రభుత్వానికి ఇది చెప్పు దెబ్బ' అని, ఇక నుంచి అనంచిన్ని బ్రాడ్ కాస్టింగ్, అనంచిన్ని ఫౌండేషన్ లతో కార్యక్రమాలను చేపడతానని, అలాగే పలు ఆర్థిక కార్యక్రమాలను స్వంత ఖర్చులతో చేపడతానని, తనపై పెట్టిన కేసుల వాళ్ళ సంగతి తమ న్యాయవాదులు చూసుకుంటారని ఈ సందర్భంగా చెప్పారు.

### కృతజ్ఞతలు

తనకు గత ఆరేళ్లుగా న్యాయపరంగా సేవలందించిన అడ్వకేట్ సంగెం సుధీర్ కుమార్, హైకోర్టు అడ్వకేట్ యల్లంకి పుల్లారావు, సీనియర్ పాత్రికేయులు , అఖిల భారత జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావుకు అనంచిన్ని వెంకటేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రముఖ పాత్రికేయులు రవిప్రకాష్ కు ధన్యవాదాలు

టివి9 వ్యవస్థాపకులు, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, ఆర్టీవి బాధ్యులు రవిప్రకాష్‌కు అనంచిన్ని వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తన కష్టకాలంలో దేవుడు ఇచ్చిన సోదరుడిలా వెన్నంటి ఉన్నారని, ఆర్థికంగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టారని, ఆ ఋణం తీర్చుకోలేనిదని ఈ సందర్భంగా అనంచిన్ని వెంకటేశ్వరరావు చెప్పారు.




ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నల్గొండ హైదరాబాద్ లలో బాణాసంచాలతో అనంచిన్ని వెంకటేశ్వరరావు అభిమానులు, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

తనపై కేసులు పెట్టిన వారి వెనుక ఉన్న వెధవలు, సంఘ నాయకుల గురించి స్పష్టమైన ఆధారాలు తన వద్ద ఉన్నాయని అనంచిన్ని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా చెప్పారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మే 29**

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాదిగా ఉంటాయని అన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీ ఎల్ ఓ లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే28:**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు.ఎస్ఐఆర్--2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ సేకరణచేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్ ఐ లు, బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న అనాధ సేవ ట్రస్ట్ కు విరాళం



**భైంసా మే 29 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**

దేగాం గ్రామానికి చెందిన గడ్డిగారి చందూరెడ్డి దేగాం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులు అమ్మ నాన్న అనాధ సేవ ట్రస్ట్ సంస్థ కు 6116 రూపాయలు అందించారు ఎటువంటి జీతాలు లేకుండా వ్యవసాయం పనులు చేస్తూ అమ్మ నాన్న అనాధ సేవ ట్రస్ట్ సంస్థ డబ్బులు విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు వారికి అనంతరం శాలవాతో సత్కరించారు.

# సమాజంబాగుండాలనికోరుకోవడమే వామపక్ష భావజాలం బి వి కే ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు





**నేలకొండపల్లి మే29 మీడియా టుడే**

ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో కీర్తిశేషులు మందడపు గోపయ్య అనసూయమ్మ, నాగుపండి సత్యనారాయణ రాములమ్మ జ్ఞాపకార్థం, పైనంపల్లి గ్రామ శాఖ సహకారంతో నిర్మించిన హాలులో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ప్రస్తుత వేసవి కాలంలో కంప్యూటర్లలో సాంకేతికంగా వస్తున్న అవాంతరాలను అధిగమించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఎయిర్ కూలర్లను మండలంలోని మోటాపురం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏలూరి రంగారావు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రైతు సంఘం నాయకులు రాయల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యమ కేంద్రాలుగా కొనసాగే సిపిఐ(ఎం) కార్యాలయాలు ప్రజా ఉద్యమాలకే పరిమితం కాకుండా సేవా కార్యాలయాలుగా రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు. నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాలలో ఆర్థిక ఇబ్బందులతో చదువును కొనసాగించలేక మధ్యలోనే నిలిపివేసిన పేదింటి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ నెలతో 5 బ్యాచ్లకు శిక్షణను పూర్తిచేసుకుని కంప్యూటర్ విద్య పట్ల తగిన తర్ఫీదును అందించి వివిధ ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగ యువతను సిద్ధం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఇప్పటికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వైద్య శిబిరాలు, కంప్యూటర్ శిక్షణ, కుట్టు మిషన్ శిక్షణతో పాటు రానున్న కాలంలో రైతు శిక్షణ కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి వ్యవసాయ రంగంలో నూతనంగా వస్తున్న శాస్త్ర సాంకేతిక విప్లవాత్మకమైన మార్పులను రైతులకు తెలియజేయాలన్నారు. వ్యవసాయ రంగంలో మరింత రాణించేందుకు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సహకరిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సత్యసాయి సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ మాట్లాడుతూ తాను గత 35 ఏళ్లుగా సత్య సాయి సేవ ట్రస్టులో ప్రధాన బాధ్యుడిగా కొనసాగుతూ ప్రజలకు సేవ చేయడానికి ప్రధాన కారణం సిపిఐ(ఎం) భావజాలమేనని అన్నారు. తాను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించడం ద్వారానే నేడు ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేశానన్నారు. గత కరోనా సమయంలో కరోనా సోకిన కుటుంబ సభ్యులే ఒకరినొకరు పట్టించుకోని పరిస్థితులలో సిపిఐ(ఎం) కార్యాలయాలలో నిర్వహించిన ఐసోలేషన్ కేంద్రాలలో పార్టీ యంత్రాంగంతో పాటు సత్యసాయి సేవా ట్రస్టు ద్వారా ప్రాణాలను పణంగా పెట్టి ఎంతోమంది బాధిత కుటుంబాలకు సేవ చేసామన్నారు. మానవసేవయే మాధవ సేవగా సత్య సాయి నడిపించిన బాటలో, మార్క్సిస్టు మహనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజాసేవలో కొనసాగడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని సేవాభావమే రియల్ కమ్యూనిజం అని, భవిష్యత్తు తరాలకు కూడా సేవాభావం, విలువలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం బోడెపూడి విజ్ఞాన కేంద్రం చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజం బాగుండాలంటే మనం బాగుండాలని, మన చుట్టూతా బాగుండాలని కోరుకోవడమే వామపక్ష భావజాలం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 6 మండలాలలో సిపిఐ(ఎం) కార్యాలయాలలో సామాన్య మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో విస్తృతంగా వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. వైద్య శిబిరాలలో బీపీ, షుగర్, గ్యాస్టిక్ సమస్యలతో బాధపడుతున్న అనేకమంది బాధితులకు వంద రూపాయలకే నెలకు సరిపడ మందులను అందిస్తున్నామన్నారు. ఇంకా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ, విద్యార్థులకు నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నట్లు తెలిపారు. పార్టీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజా ఉద్యమాలకు పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల పట్ల పార్టీ యంత్రాంగం, శ్రేణులు విస్తృతంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కరోనా సమయంలో 200 మందికి పైగా ఐసోలేషన్ కేంద్రాలలో రెండు నెలల పాటు ప్రాణాలను ఫణంగా పెట్టి బాధితులను కాపాడిన ఘనత సిపిఐ(ఎం) యంత్రంగానికే దక్కిందన్నారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి పేదలకు అండగా నిలబడతామని చెప్పారు. బీవీకే ట్రస్ట్ నిర్వాహకులు వాసిరెడ్...

# కొల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**రైతులకు ఇబ్బందులు కలగకుండా తూకాలు వేగవంతం చేయాలి**

**అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి**

**. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 29):**

జిల్లాలోని శామీర్ పేట మండలంలోని కొల్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను, ధాన్యం నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. తూకం వేసే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర రైతులకు దక్కేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సుగుణాబాయి, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భిక్షం, స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# దళితులకు 2 బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపు గర్వకారణం

**అట్రాసిటీ బాధితులకు ఇళ్లు, ఉపాధి, పెన్షన్ కల్పించాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**మేడ్చల్ జిల్లాను దత్తత తీసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్: కమిషన్ సభ్యులు జిల్లా శంకర్**

**కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (మే 29:**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు రెండు పడకల గదుల (2 బీహెచ్‌కే) ఇళ్లను కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను దత్తత తీసుకోవడం జిల్లాకు మరింత ప్రాధాన్యం తీసుకువస్తుందని కమిషన్ సభ్యుడు జిల్లా శంకర్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,.. అట్రాసిటీ బాధితులకు ఇళ్లతో పాటు ఉపాధి అవకాశాలు, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు కూడా అందేలా రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి నెల 25వ తేదీన తహసీల్దార్లు తప్పనిసరిగా 'సివిల్ రైట్స్ డే' నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అట్రాసిటీ కేసులకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం ఒకరే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉండడం వల్ల కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని పేర్కొంటూ, మరో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకానికి చర్యలు చేపట్టాలని కోరారు.




ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సఫాయి కర్మచారులకు క్రమం తప్పకుండా పీపీఈ కిట్లు అందించడంతో పాటు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ,... కమిషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. ఇటీవల అద్రాస్పల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా దళితులకు ఆలయ ప్రవేశం కల్పించలేదన్న వివాదాన్ని కమిషన్ చొరవతో ఇరువర్గాలతో చర్చించి సామరస్యపూర్వకంగా పరిష్కరించినట్లు తెలిపారు. పరస్పర అవగాహనతో ముగ్గురిపై నమోదైన అట్రాసిటీ కేసులను వెనక్కి తీసుకునేలా చేయడంలో పోలీసుల పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. జిల్లాలో పీసీఆర్, పీఓఏ చట్టాల అమలు పకడ్బందీగా జరిగేలా చూడాలని, ఎఫ్ఐఆర్ నమోదు కాగానే బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్, డీఆర్ఓ మాలతి, ఆర్డీఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103